Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4 సంచిక : 106
పేజీలు - 8 వెల - రూ 5 : 00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
శనివారం 07, అక్టోబర్-2023

## నిరంతర విద్యుత్‌పై విపక్షాల రాజకీయం



3లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## ఖర్గే, రాహుల్ గాంధీతో శరద్ పవార్ భేటీ



### ప్రతిపక్ష ఇండియా కూటమి కార్యాచరణపై చర్చ

న్యూఢిల్లీ,అక్టోబర్6 : ఎన్సీపీ అధినేత శరద్ పవార్ శుక్రవారం కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కీలక నేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్ష ఇండియా కూటమి కార్యా చరణపై నేతలు చర్చించారు. సెప్టెంబర్ 1న ముంబైలో చివరిసారిగా సమావేశమైన ఇండియా కూటమి, తదుపరి కార్యాచరణపై చర్చిస్తున్నట్లు తెలిసింది. ముంబై సమావేశం తర్వాత ఎక్కడ భేటీ కావాలనే విషయాన్ని కూటమి నిర్ణయించలేదు. ఈ నేపథ్యంలో మరోసారి కూటమి నేతలు భేటీ కావచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తాజాగా శరద్ పవార్, ఖర్గే, రాహుల్ గాంధీల మధ్య 40 నిమిషాల పాటు సమావేశం జరిగింది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఎలా ఢీకొట్టాలని మిగతా 2లో..

# మళ్ళీ వచ్చేది కేసీఆరే..



వరంగల్,- ప్రజామంటలు అక్టోబర్ 06 : ఖిల్లా వరంగల్ లో తూర్పు నియోజకవర్గ సంక్షేమ సభలో మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ.. ఒకే రోజు 15 వేల మందికి సంక్షేమ పథకాలు మంజూరు పత్రాలు అందజేసిన ఘనత సీఎం కేసీఆర్ ది అని పేర్కొన్నారు. కేసీఆర్ అంటేనే సంక్షేమం.. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు కేసిఆర్ ను చూసి కాంగ్రెస్ బిజేపి నాయకులు వ్యవహరిస్తున్నారు.. ఎవరో వచ్చి ఏదేదో చేస్తామంటే ఆగం కాకండీ అని ఆయన చెప్పారు. తొందరలోనే శుభ వార్త వింటారు.. ఎవరెవరికి ఏం చేయాలో కేసీఆర్ ఆలోచిస్తున్నారు.. ఇప్పటి వరకు చేసింది కేసిఆరే.. మళ్ళీ వచ్చేది కేసీఆరే.. ఏం చేయాలన్నా కేసిఆరే చేస్తారు అని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికలు రాగానే పొలిటికల్ టూరిస్టులు వస్తారు అంటూ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం ఓట్లు కోసం ఎన్నికలప్పుడు వచ్చే నాయకులను నమ్మకండి.. మేము 9 ఏళ్ళలో ఏం చేశామో చెబుతూ ఓట్లు అడుగుతున్నాం.. వాళ్ళు ఏం చేశారని ఓట్లు అడుగుతారో చెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు. పదేళ్ళలో ఏది అడిగినా ఇచ్చింది కేసిఆరే.. ఆయనకు అండగా ఉంటామని చెప్పండి.. బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి అని మంత్రి కోరారు. రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే.. ఏం చేయాలన్నా కేసిఆరే చేస్తారు అని మంత్రి కేటిఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్-బీజేపీ నాయకులు చెప్పే మాటలు నమ్మితే మీరు ఆగమవుతారు అని మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. సీఎం కేసిఆర్ అంటేనే సంక్షేమం.. పేదవాళ్ల కళ్ళలో సంతోషం చూడడమే మిగతా 2లో..

- ఇప్పటి వరకు చేసింది కేసిఆరే..
- ఏం చేయాలన్నా కేసిఆరే చేస్తారు
- ఎవరెవరికి ఏం చేయాలో కేసీఆర్ ఆలోచిస్తున్నారు
- తొందరలోనే శుభ వార్త వింటారు
- ఖిల్లా వరంగల్ పర్యటనలో మంత్రి కేటీఆర్
- ఏం చేశారని ఓట్లు అడుగుతారు?
- కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలదీసిన కేటీఆర్

## అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులతో సీఈసీ భేటీ

### 5 రాష్ట్రాలలో ఎన్నికల నిర్వహణకు సమాయత్తం



న్యూఢిల్లీ,అక్టోబర్6 : ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులతో సీఈసీ భేటీ అయింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, రాజస్థాన్‌తో పాటు మిజోరాం ఎన్నికల పరిశీలకులతో అనేక అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం చర్చించింది. ఈ సమావేశానికి మొత్తం 1180 మంది ఎన్నికల పరిశీలకులు హాజరయ్యారు. సజావుగా ఎన్నికల నిర్వహణతో పాటు మద్యం, డబ్బు అక్రమ రవాణాను అరికట్టడం, ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయాలని వారికి ఎన్నికల సంఘం అవగాహన కల్పించింది. మిజోరం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణలలో అసెంబ్లీ ఎన్నికల సమాయత్తం కోసం ఈ సమావేశం జరిగింది. ఎన్నికల అబ్జర్వర్లు నిక్కచ్చిగా పని చేయాలని.. తటస్థంగా, నైతికంగా ఉండాలని వారికి సూచించింది. న్నికల పరిశీలకులకు కేంద్ర ఎన్నికల సంఘం బ్రీఫింగ్ ఇచ్చింది. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచనలు చేసింది. స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన, ప్రేరేపిత రహిత ఎన్నికలను నిర్వహించాలని పేర్కొంది. వికలాంగులు, మిగతా 2లో..

### విస్తృత ప్రచారానికి సిద్ధమైన కాంగ్రెస్



- ఈనెల 14 నుంచి కాంగ్రెస్ బస్సు యాత్ర
- 18న రాష్ట్రానికి రాహుల్ గాంధీ రాక
- 3రోజులపాటు యాత్రలో పాల్గొనే అవకాశం

2లో..

## నక్సలిజం మానవాళికి శాపం

- నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా
- వామపక్ష తీవ్రవాదంపై పలు రాష్ట్రాలతో సమీక్ష



న్యూఢిల్లీ,అక్టోబర్6 : రెండేళ్లలో దేశం నుంచి వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా శుక్రవారం అన్నారు. లెఫ్ట్ వింగ్ తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాలలో భద్రతా పరిస్థితిని సమీక్షించే సమావేశానికి అధ్యక్షత వహించిన అమిత్ షా.. 2022 సంవత్సరంలో గత నాలుగు దశాబ్దాలలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో అతి తక్కువ హింస, మరణాలు సంభవించాయని చెప్పారు. నక్సలిజం మానవాళికి శాపమని, దానిని అన్ని రకాలుగా రూపుమాపేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, జార?ండ్ ముఖ్యమంత్రులతో పాటు పలు రాష్ట్రాల మంత్రులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కూడా హాజరయ్యారు. కాగా ఒడిశా, బీహార్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు రాష్ట్ర మంత్రులు ప్రాతినిధ్యం వహించారు. 2010తో పోలిస్తే 2022లో నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల్లో హింసాత్మక ఘటనలు 77 శాతం తగ్గాయని అధికారులు తెలిపారు. గత ఐదేళ్లలో దేశంలో మిగతా 2లో..

## మూడోసారి అధికారంలోకి సీఎం కేసీఆర్..

- కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దు.. రేవంత్ ఆర్ఎస్ఎస్ వ్యక్తి
- కాంగ్రెస్ దారుణాలను ప్రత్యక్షంగా చూశాను
- ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

2లో..



## విద్యావ్యవస్థలో సమూల మార్పులు

- తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల చదువులకు ప్రోత్సాహం
- ఈ పథకం ద్వారా 20 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి : మంత్రి హరీశ్‌రావు

3లో..



## అల్పాహార పథకంలో విద్యార్థులు భాగస్వాములే



జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజా మంటలు) : విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులు విద్యా ప్రమాణాల పెంపులను మానవీయ కోణంలో ఆలోచించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టగా శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు, జెడ్పి చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఏ కార్యక్రమమైనా విద్యార్థులతోనే శ్రీ కారం చుట్టబడుతుంది ఇదిలా ఉండగా అల్పాహార పథకం ప్రారంభోత్సవంలో స్వల్పంగా అయినా తమ సేవలను విద్యార్థులు అందించారు. కార్యక్రమంలో విద్యార్థులు నీళ్లుఅందించడము, టిఫిన్ అందించడం లాంటి చిన్న సేవలు చేయడము సరైనప్పటికీ ప్రతినిత్యం నిర్వహించే అల్పాహార కార్యక్రమంలో మానవ వనరులు అంతంతమాత్రంగానే ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులే స్వయంగా సేవకులుగా మారుతారేమోనని కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన వారు గుసగుసలాడుకోవడం కనిపించింది. సాక్షాత్తు జిల్లా అధికారుల నేతృత్వంలోనే విద్యార్థులు సేవలు అందించడం కొసమెరుపు.

## కృష్ణా జలాల ట్రిబ్యునల్ జాప్యం బాధ్యత బిజేపి ప్రభుత్వానిదే



హైదరాబాద అక్టోబర్ 06 (ప్రజా మంటలు) : కృష్ణా జలాల ట్రిబ్యునల్ ఏర్పాటుపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొమ్మిదేళ్లు తాత్సారం చేసిన వైఖరినీ ఖండించిన వినోద్ కుమార్, బిజెపి నాయకులు బండి సంజయ్, కిషన్ రెడ్డి అవగాహన లేకుండా, వాస్తవ విషయాలు తెలియక మాట్లాడిన తీరును తేటతెల్లం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ, అక్టోబర్ 4 న కేంద్ర క్యాబినెట్ తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపకం కోసం నదీ జలాల వివాదాల చట్టం 1956, సెక్షన్ 5(1) ప్రకారం ప్రస్తుతం.. విచారణ కొనసాగిస్తున్న బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు అదనపు %ూ=% ను నివేదించాలని తీసుకున్న నిర్ణయం స్వాగతించ వలసిందే. అయితే 9 ఏండ్ల కాలయాపన తర్వాత ఎన్నికల ముందు ఈ నిర్ణయం వెలువడటమే బాధాకరమనీ, ఈ నిర్ణయం వెలువడడానికి కేంద్ర ప్రభుత్వానికి 9 ఏళ్ళు పట్టిందా అని ప్రశ్నించారు. .కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం వల్లనే కృష్ణా జలాల ట్రిబ్యునల్ ఆలస్యం జరిగిందని అనడం వారు తమ తప్పిదాన్ని కప్పి పుచ్చుకోవడమే తప్ప మరొకటి కాదని, వారిద్దరికీ కూడా కృష్ణా నది జలా పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరాయంగా చేసిన పోరాట చరిత్ర తెలియదని, తెలంగాణకు ఇది గొప్ప విజయం. సీఎం కేసీఆర్ పట్టుబట్టి సాధించిన విజయమనీ ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పాటు అయిన నెల మిగతా 2లో..

### ప్రజానాడి




## అభ్యర్థుల ప్రకటన మరింత ఆలస్యమేనా?

- రాష్ట్రంలో వామపక్షాలతో పొత్తులపై చర్చలు
- సీపీఐకి మునుగోడు, సీపీఎంకి హుస్నాబాద్ ఇచ్చే అవకాశం




హైదరాబాద్,అక్టోబర్6 : అభ్యర్థుల ప్రకటన ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నట్లు.. కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రధానంగా జాతీయస్థాయిలో వామపక్షాలు కలిసొస్తున్నందున రాష్ట్రంలో పొత్తులపై చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రెండు పార్టీలు చెరో రెండు ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు సమాచారం. సీపీఐ మునుగోడు, హుస్నాబాద్, సీపీఎం కొత్తగూడెంతో పాటు మరొకస్థానం ఖమ్మంలోనే కావాలని కోరుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మిగతా 2లో..

## ఉద్యమ సమయంలో హనుమకొండ కదనరంగం

- పార్టీకి బలాన్నిచ్చేది వరంగల్
- ఉద్యమానికి ఊపిరిలూదింది ఓరుగల్లునే
- సంక్రాంతికి వచ్చే గగ్గిరెద్దుల్లను నమ్మొద్దు
- ఓరుగల్లుకు ఎప్పుడూ రుణపడి ఉంటా
- బహిరంగ సభలో మంత్రి కెటిఆర్



వరంగల్,అక్టోబర్6 : తెలంగాణ ఉద్యమ సమయంలో వరంగల్, హనుమకొండనే కదన రంగమైంది.. ఉద్యమానికి కేంద్ర బిందువైంది అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. పార్టీకి ఎప్పుడు బలం కావాలన్న మనం అతిపెద్ద ప్రజాగర్జన, బహిరంగ సభ ఇదే వరంగల్ గడ్డ, హనుమకొండ నియోజకవర్గంలో పెట్టుకున్నాం. 23 ఏండ్లలో ఎన్నో సందర్భాల్లో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదింది ఈ ఓరుగల్లు గడ్డనే. మీకందరికి రుణపడి ఉంటాం. ఓరుగల్లు బిడ్డలకు శిరసు వంచి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. వరంగల్‌లో వేల కోట్ల రూపాయాలతో చేపట్టిన అభివృద్ధి పనులకు మిగతా 2లో..

prajamantalau daily pages (07-10)d_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 10/7/2023 5:12 AM Page 2



# మంత్రి హరీష్ రావుకు శిలాఫలకాలపై ఉన్న అత్యుత్సాహం

### విష జ్వరాలను అరికట్టడంలో లేదు

### కాంగ్రెస్ పార్టీ బీసీ మహిళ లీడర్, మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క ధ్వజం




**మెట్ పల్లి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** మెట్ పల్లి డివిజన్ లో ఆమె శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కెసిఆర్ లేదా మంత్రి కేటీఆర్ ఎమ్మెల్సీ కవిత మంత్రి హరీష్ రావులు జగిత్యాల జిల్లాలో పర్యటించిన ప్రతిసారి ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం పరిపాటిగా మారిపోయిందని వారికి ఎందుకింత భయం అని ప్రశ్నించారు. ఎలాంటి సమాచారం లేకుండా శుక్రవారం ఉదయం 6 గంటలకు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తో పాటు స్థానిక పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేసి తమ స్వేచ్ఛ హక్కులకు భంగం కలిగించారని, ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో ఎప్పుడో పూర్తి కావాల్సిన కోరుట్ల వంద పడకల ఆసుపత్రి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆగమేగల మీద ప్రారంభించాల్సిన ఔచిత్యమేమిటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ పాలన అవినీతిమయమైందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళిత బంధు, రైతుబంధు, బీసీ బంధు మొదలుకొని నేటి గృహలక్ష్మి, రైతు రుణమాఫీ వరకు అంతా మోసమేనని, కోళ్లకు నూకలు చల్లి గుళ్ళ కింద కమ్మినట్టు, ఒక్కో ఓటుకు వంద అబద్ధాలాడి ప్రజలను వంచించడంలో కేసీఆర్ కు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. కరోనా కష్ట కాలంలో తమ ప్రాణాలను ఫణంగా గా పెట్టి, కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించిన అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిశీలించి న్యాయం చేయాల్సిన ప్రభుత్వం.. వారిని కరివేపాకుల వాడుకొని, నేడు వారిబ్రతుకులను రోడ్డున పడేశారని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలతో మైండ్ బ్లాక్ ఐన కేసీఆర్ ప్రభుత్వానికి ఇక ఏ హామీలు ఇచ్చినా బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మేస్థితిలో లేరని పప్పు బెల్లాల్ల నీకింత నాకింత అంటూ పంచుకోవడంలోనే పాలన పూర్తి చేశారని, ఇప్పుడు కొత్తగా ఏం చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. కోరుట్ల నియోజకవర్గంలో పారిశుద్ధ్యం లోపించి దోమలు స్వైర విహారం చేస్తుంటే పాలకులు అధికారులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహించారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో ఖాళీ స్థలాలు మురుగు కూపాలుగా మారి దోమలు దుర్వాసనలతో ప్రజలు అనారోగ్యం బారిన పడి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళితే అక్కడ సరైన సిబ్బంది లేక ప్రైవేట్ హాస్పిటళ్లు కిక్కిరిసిపోతున్నాయని ధ్వజమెత్తారు. అధికారులను అప్రమత్తం చేసి ఆదేశాలు ఇవ్వాల్సిన ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రారంభోత్సవాల పేరిట ప్రచార యాత్ర చేయడం దురదృష్టకరమన్నారు. పారిశుధ్య సిబ్బందిని అప్రమత్తం చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహించారని, దానికి తోడు గ్రామ పంచాయతీల్లో సైతం సరిపడా కార్మికులు లేక గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ఫలితంగానే విష జ్వరాల కేసులు పెరుగుతున్నాయని జ్వరము, దగ్గు, జలుబు, నొప్పులతో బాధపడుతూ నిత్యం 100 నుంచి 200 మంది ప్రజలు ఔట్ పేషెంట్ గా చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించి విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది ఎలుముల రాంబాబు, సంగు గంగాధర్, తాండ్ర నరసయ్య, రావుల గణేష్, ధోనోజి వెంకటేష్, రాజేష్, సంతోష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తలసాని బర్త్ డే వేడుకల జోష్

### మంత్రి ఇంటి వద్ద పండుగ వాతావరణం

**సనత్ నగర్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద శుక్రవారం ఘనంగా జరిగాయి. మంత్రి పుట్టినరోజు సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిదులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పుష్పగుచ్చాలను అందజేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, విజయ డెయిరీ చైర్మన్ సోమా భరత్ కుమార్ గుప్తా, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ రాంచందర్, మత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం బూక్యా, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ రవీందర్ యాదవ్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, జనరల్ మేనేజర్ కృష్ణ, శశాంక్, నర్సింగ్ రావు, పలువురు పోలీసు అధికారులు ఉన్నారు. జైన్ సమాజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో మంత్రి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మంత్రికి జైన్ సమాజ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.



**సర్వమత ప్రార్ధనలతో మంత్రికి ఆశీర్వాదం:** మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినం సందర్భంగా పద్మారావు నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వెస్ట్ మారేడ్ పల్లిలోని మంత్రి నివాసం వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకలు పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా జరిగాయి. సర్వమత ప్రార్ధనలు నిర్వహించి మంత్రిని ఆశీర్వదించారు. క్రేన్ సాయంతో భారీ పూలమాలను మంత్రికి అలంకరించారు. అనంతరం కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షులు వెంకటేషన్ రాజు, నాయకులు శైలేందర్, బాలరాజ్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# వడ్లంకొండలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని

### ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శివలింగయ్య



**జనగామ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** జనగామ మండలం వడ్లకొండ గ్రామం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకంను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం అని అన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ఉదయం పిల్లలకు రుచికరమైన అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా సంస్కరణలు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల ద్వారా సోషల్ ఫోరం టాలెంట్ టెస్టులో మన జిల్లా రెండవ స్థానంలో నిలిచిందన్నారు. అంతకుముందు కలెక్టర్ ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ప్రారంభించి విద్యార్థులతో కలిసి ముచ్చటిస్తూ అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుహాసిని, జిల్లా విద్యాశాఖ అధికారి కే.రాము, సిపిఓ ఇస్మాయిల్, స్థానిక సర్పంచ్ బొల్లం శారద తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీలో నగదు బదిలీకై

### అక్టోబర్ 9న పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి



**జనగామ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** గొర్రెల పంపిణీకి సరిపడా నిధులు కేటాయించి,నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 9న రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడికి వేలాది మంది గొల్ల కురుమలు తరలి రావాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోటె దేవేందర్. సాదం రమేష్ లు పిలుపునిచ్చారు.శుక్రవారం జనగాం జిల్లా కేంద్రంలోని బీరప్ప గుడి ఆవరణలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల అధ్యక్షులు బుమాండ్ల కుమారస్వామి, లింగాల ఘనపూర్ మండల కన్వీనర్ కర్రే కృష్ణ పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడల పోటీల్లో మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థుల విజయం

**ధర్మపురి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** మహాత్మ జ్యోతిబాపూలే సొసైటీ ఆధ్వర్యంలో వెల్గటూరు మండలం స్తంభంపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడలలో అండర్-19 విభాగంలో కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. దీనిలో భాగంగా వాలీబాల్ క్రీడలో, మొదటి స్థానాన్ని ఖోఖో క్రీడలో ద్వితీయ స్థానాన్ని మరియు అథ్లెటిక్స్ లో మొత్తం 24 పథకాలను 13 బంగారు పథకాలు,6 వెండి పతకాలు మరియు 5 కాంస్య పథకాలు కైవసం చేసుకున్నారు. వీరిలో ఏ. హరీష్ అనే విద్యార్థి ఏకంగా 7 పథకాలను, పి. శ్రీశాంత్ మూడు పథకాలను సాధించారు. ఏం.రాజశేఖర్ అనే విద్యార్థి 7 పథకాలతో పాటు వ్యక్తిగత ఛాంపియన్షిప్ ను సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ %ూ%. రాధా కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... తమ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో విజయం సాధించి రావడం తమకు చాలా సంతోషాన్ని కలిగించిందని సాధన చేస్తే సాధ్యం కానిది ఏదీ లేదని విద్యార్థులందరూ చదువుతోపాటు క్రీడల్లో రాణించి దేశ కీర్తి ప్రతిష్టను పెంచాలని తెలిపారు. దీనికి కృషిచేసిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అంజయ్యను ప్రత్యేకంగా అభినందించారు దీనితోపాటు తమ కళాశాలకు అండర్ 19 విభాగంలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ రావడం జరిగిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ. రాధాకృష్ణన్, స్తంభం పెల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జే. రాజేశం, ఫిజికల్ డైరెక్టర్ అంజయ్య, వైస్ ప్రిన్సిపాల్ జి. శ్రీకాంత్, డిప్యూటీ వార్డెన్ ఐ. రవి మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

### రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నోడల్ ఆఫీసర్స్ కు ట్రైనింగ్



**జనగామ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసిని లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సంబంధిత సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య, మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో ఎన్నికల విధులకు సంబంధించి శాఖల వారీగా కమిటీలు ,ప్రత్యేక నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వారిగా సెక్టోరోల్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి కావాల్సిన వసతులు సౌకర్యాలు సరిగా ఉన్నాయో లేవో తనిఖీ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రంలో దివ్యాంగ, ఓటరుల కోసం ర్యాంపు, త్రాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, తదితర మౌలిక సదుపాయాలు సరిగా ఉన్నాయో తనిఖీ చేయాలన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్, మీడియా రూమ్ సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో అనుమతుల మంజూరు, చెక్పోస్టుల ఏర్పాటు, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులను అందుబాటులో ఉంచుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల కోడ్, షెడ్యూల్ వచ్చిన తర్వాత సిబ్బంది పకడ్బందీగా ఎన్నికల విధులలో చేరాలని నామినేషన్ ప్రక్రియ నుండి అభ్యర్థుల యొక్క వ్యయ ప్రణాళికకు పరిశీలనకు కమిటీలను సిద్ధం చేసుకోవాలన్నారు. మొబైల్ స్క్వాడ్, ట్రాన్స్పోర్టేషన్, చెక్పోస్ట్, సీజింగ్, సర్వే లైన్స్ కెమెర్స్ సిస్టం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, తదితర అంశాలను రూట్ మ్యాప్ వేసుకొని సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కమిటీల వారిగా ఎన్నికల మాస్టర్ ట్రేడర్స్ తో సంబంధిత సిబ్బందికి ప్రతి విషయంలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ శిక్షణ తరగతులలో జనగామ, స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి, రిటర్నింగ్ అధికారులు మురళీకృష్ణ, రామ్మూర్తి, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరోల్ అధికారులు, మాస్టర్ ట్రేనర్స్, ఎన్నికల తాహసిల్దార్స్ ఎతేశాం అలీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**తరిగొప్పుల అక్టోబర్6 (ప్రజామంటలు):**

మోడీని విమర్శించేంత స్థాయి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిది కాదని భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ప్రధాని మోడీపై చేసిన వాఖ్యలను తీవ్రంగాను వ్యతిరేకచరు. మీ అవినీతితో టికెట్ దక్కలేదని నిరాశ తో మోడీ అభివృద్ధి పాలనపై విమర్శిస్తున్నారు, తొమ్మిదినర సంవత్సరముల పాలనలో నియోజకవర్గ ప్రజలను పట్టించుకోలేదని, మండలానికి నలుగురు ప్రతినిధులను ఏర్పాటు చేసుకొని చేసిన అవినీతి భూకబ్జాలు ప్రతి ఒక్కరికి తెలిసినదేనని, కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ లోని 32జిల్లాలో మూడు జిల్లాలే అభివృద్ధి చెందాయని, ఖజానా మొత్తం మూడు జిల్లాలకు మరల్చుకుంటుంటే జనగామ అభివృద్ధి గురుంచి ఎన్నడు అసెంబ్లీలో ప్రశ్నించ లేదని విమర్శించారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధి నీ చేతకాని పాలనే నిదర్శనమని ఎద్దేవాచేశారు. మోడీ చేస్తున్న దేశాభివృద్ధిని చూసి ప్రపంచ దేశాలు స్వాగతిస్తున్న తరుణంలో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఇకపై మోడీనే గాని బిజెపి కార్యకర్తలనే గాని విమర్శిస్తే తగిన బుద్ధి చెప్తామని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏడెల్లి రాం నర్సింహారెడ్డి, రాం బ్రహ్మాచారి, రాజు నాయక్, కొన్నె రాజు, తలకొక్కుల శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# కరెంటు మంచినీరు మౌలిక వసతులు కల్పించాలి



**జనగామ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని వీరనారి చాకలి ఐలమ్మ నగర్ (మూడో విడత ఇందిరమ్మ) కాలనీలో కరెంటు మంచినీరు మౌలిక సదుపాయాలు కల్పించాలని శుక్రవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మెమో రాండం అందజేసారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం జనగామ పట్టణంలోని ఇల్లు లేని వారికి పేదలందరికీ 1144 మంది లబ్బిదారులకు ఇండ్ల నిర్మాణం కోసం పట్టాలి ఇవ్వడం జరిగింది కానీ అక్కడ కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడంతో పేదలు నివాసం చేయలేని పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్ చాకలి ఐలమ్మ నగర్ కాలనీ అధ్యక్షులు కళ్యాణ లింగం ఉపాధ్యాక్షురాలు ఎండీ గౌసియా కొన్నె శాంత ముషిపట్ల జయ దామెర అబ్రహం లింకన్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుసరి నాగరాజు పాల్గొన్నారు.

# విద్యార్థులు నిరంతర అధ్యయనం చేయాలి

### జూలూరి గౌరీ శంకర్



**జనగామ అక్టోబర్ 6 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్ విచ్చేసి విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థులతో నిర్వహించిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురిజాల శంకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర అధ్యయనంతో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అలాంటి అధ్యయనానికి అవసరమైన వివిధ ప్రక్రియలను స్వతహాగా ఎంచుకోవాలని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కళాశాల స్థాయి విద్యార్థులతో 'మన ఊరు-మన చరిత్ర' అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ప్రతి గ్రామం యొక్క చరిత్రను మనము రికార్డు చేసుకోవాలి అన్నారు. గ్రామంలో జరుగుతున్న మార్పులను కూడా చరిత్రలో రికార్డు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,షఫీ అహామద్, రాజు, అజీజ్ పాష, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాల ట్రిబ్యునల్ జాప్యం బాధ్యత బిజేపి ప్రభుత్వానిదే

(మొదటిపేజీ తరువాయి)

రోజులకే సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఆనాటి సాగునీట శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి అరవింద్ రెడ్డి, నదీ జలాల వివాదాల చట్టం 1956, సెక్షన్ 3 ప్రకారం కృష్ణా జలాల పంపిణీ కోసం ట్రిబ్యునల్ ఏర్పాటు చేయమని 14.7.2014 న లేఖ రాశారని, కేంద్రం అంతర్రాష్ట్ర జలాల వివాదాల చట్టానికి బదులుగా రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం. విచారణకు ఆదేశించిందని, ఈ విచారణ వలన తెలంగాణకి న్యాయమైన వాటా లభించే అవకాశం లేదని సీఎం కేసీఆర్ కు తెలుసునాని, అందుకే ఆయన నిరంతరాయంగా ఈ చట్టం సెక్షన్ 3 ప్రకారం పునః పంపిణీకి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయమని డిమాండ్ చేస్తూనే ఉన్నారు.ఇప్పటికి 9 ఏండ్ల విలువైన కాలం హరించుకుపోయిందని, ఇకనైనా, 1 లేదా 2 ఏండ్ల నిర్దిష్ట కాల పరిమితిని విధిస్తూ ట్రిబ్యునల్ కు అదనపు టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ను నివేదిస్తే తెలంగాణకు కృష్ణ జలాల్లో న్యాయమైన వాటా త్వరితగతిన దక్కుతుందని, క్యాబినెట్ నిర్ణయం ద్వారా త్వరితగతిన పునః పంపిణీ ప్రక్రియ పూర్తి కావాలని ఆశిస్తున్నామని వినోద్ కుమార్ అన్నారు. సమావేశంలో ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ రవీందర్ సింగ్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావులు పాల్గొన్నారు

# రాష్ట్ర విధాన నిర్ణయంలో జోక్యం చేసుకోలేం

- వ్యక్తుల వ్యక్తిగత డేటాను ప్రభుత్వం పబ్లిక్ చేయకూడదు
- కుల ఆధారిత జనాభా గణన నివేదిక ఏమిటి?
- బీహార్‌లో కుల గణనపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,అక్టోబర్6 :** బీహార్‌లోని నితీష్ కుమార్ ప్రభుత్వం కుల గణనకు సంబంధించిన నివేదికను బహిరంగపరిచింది. ఇందులో రాష్ట్రంలోని కులాల పరిస్థితి గురించిన సమాచారం అందించారు. కాగా, శుక్రవారం సుప్రీంకోర్టులో కుల గణనపై విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో నితీష్ కుమార్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కుల గణన వివరాలను ప్రచురించకుండా బీహార్ ప్రభుత్వాన్ని అడ్డుకోబోమని, రాష్ట్ర విధాన నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు శుక్రవారం తెలిపింది.బీహార్‌లో కులాల సర్వేకు అనుమతినిస్తూ ఆగస్టు 1న పాట్నా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం అధికారికంగా నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వ విధానాలను అడ్డుకోలేమని కోర్టు పేర్కొంది. అయితే సర్వే సమయంలో తీసుకున్న వ్యక్తుల వ్యక్తిగత డేటాను ప్రభుత్వం పబ్లిక్ చేయకూడదని న్యాయస్థానం పేర్కొంది. ఇప్పుడు ఈ విషయం జనవరిలో విచారణకు రానుంది. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా నితీష్ ప్రభుత్వం



కులాల సర్వే నివేదికను బహిరంగపరిచింది. మరోవైపు కుల సర్వేపై పిటిషన్ సుప్రీంకోర్టుకు చేరింది. దీనిపై విచారణ తేదీని అక్టోబర్ 6వ తేదీకి నిర్ణయించారు. ఇప్పుడు దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు బీహార్‌లోని నితీష్ కుమార్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కుల గణనలో వ్యక్తుల వ్యక్తిగత డేటాను పబ్లిక్ చేయకూడదని చెప్పబడింది. అలాగే జనవరిలోగా నోటీసుపై స్పందించాలని బీహార్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. కుల ఆధారిత జనాభా గణన నివేదిక ఏమిటి? బీహార్‌లో కుల గణన నివేదిక ప్రకారం, అత్యంత వెనుకబడిన తరగతి జనాభా 36.01 శాతం, ఇతర వెనుకబడిన తరగతి 27 శాతం. షెడ్యూల్డ్ కులాలు 19.65 శాతం, షెడ్యూల్డ్ తెగలు 1.68 శాతం. రాష్ట్రంలోని మొత్తం 13 కోట్లకు పైగా జనాభాలో అగ్రవర్ణాల వారు 15.52 శాతం ఉన్నారు. సర్వే ప్రక్రియ లేదా సర్వే ఫలితాల ప్రచురణపై స్టే విధించేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి సుప్రీంకోర్టు పదేపదే నిరాకరించింది. అయితే, ఇప్పుడు ఎవరి వ్యక్తిగత డేటాను పబ్లిక్ చేయకూడదని కోర్టు చెప్పింది.

# సీఎం అల్పాహార పథకం ప్రారంభం

### రాష్ట్రవ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభం

**హైదరాబాద్,అక్టోబర్6 :** రాష్ట్రవ్యాప్తంగా సీఎం అల్పాహార పథకం లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లాలోని రావిర్యాలలోని ప్రభుత్వ పాఠశాలలో పథకాన్ని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ పథకం ద్వారా 23 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందనుంది. ద్వారా చిన్నారుల కడుపు నింపుతున్న సర్కారు... బడికి వచ్చే సమయంలో ఏం తినకుండా వస్తున్నారని గుర్తించి ముఖ్య మంత్రి అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టింది. రంగారెడ్డి జిల్లా ర్యావిలాల పాఠశాలలో మంత్రి హరీశ్‌రావుతో కలిసి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించగా.. దసరా సెలవుల తర్వాత పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుందని ప్రభుత్వం తెలిపింది. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం ఎన్నో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్న మంత్రులు.. ఆ ఫలితాలు కనిపిస్తున్నాయని వివరించారు. అల్పాహార పథకం పేద పిల్లలకు వరమన్న మంత్రులు.. మఖ్యమంత్రి కేసీఆర్ ఏ పథకం ప్రారంభించినా దానివెనక ఓ మానవీయ కోణంఉందని పునరుద్ఘాటించారు. సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని తిని.. కాసేపు వారితో ముచ్చటించారు. వారికి మంత్రి కేటీఆర్ అల్పాహారాన్ని వడ్డించారు. ఇలాగే విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు కేటీఆర్ తెలిపారు. రోజుకో పౌష్టికాహారాన్ని వడ్డించనున్నామని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యమే ముఖ్యమని అన్నారు. పథకం అమలు పర్యవేక్షణ బాధ్యతలను పట్టణ ప్రాంతాల్లో.. మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా అదనపు కలెక్టర్లకు ప్రభుత్వం అప్పగించింది. ఈ పథకం ద్వారా 27,147 పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి చదివే.. దాదాపు 23 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి కలగనుందని మంత్రులు వివరి ంచారు. ప్రతి విద్యా ర్థి విధిగా అల్పాహారాన్ని తిని.. ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం కోరుకుంటోందని చెప్పారు. సోమవారం ఇడ్లీ-సాంబారు లేదా గోధుమరవ్వ, మంగళవారం పూరి, ఆలు కుర్మ లేదా టామటా బాత్, బుధవారం ఉప్మా-సాంబారు లేదా బియ్యం కిచిడి, గురువారం చిరు ధాన్యాలతో చేసే ఇడ్లీ-సాంబరు లేదా పొంగల్-సాంబారు, శుక్రవారం ఉగ్గాని లేదా చిరు ధాన్యాల ఇడ్లీ, శనివారం పొంగల్ సాంబారు లేదా కూరగాయలతో చేసిన పులావ్ వడ్డిస్తామని చెప్పారు.

prajamantalau daily pages (07-10)d_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 10/7/2023 5:12 AM Page 3



## (మొదటిపేజీ తరువాయి)

### ఖర్గే, రాహుల్ గాంధీతో శరద్ పవార్ భేటీ

నేతలు చర్చించారు. రాహుల్ గాంధీతో పాటు దేశ ప్రజల గొంతు వినిపించడానికి ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ కలిశారని ఖర్గే ఎక్స్(ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. మేము ప్రతీ సవాల్‌కి సిద్ధంగా ఉన్నాం, జూడేగా భారత్, జీతేగా ఇండియా( భారత్ ఏకమవుతుంది, భారత్ గెలుస్తుంది) అని ట్వీట్ చేశారు. అక్టోబర్ నెలలో మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లో ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు ర్యాలీ నిర్వహించాలని అనుకున్నప్పటికీ.. ఇది రద్దైంది. డీఎంకే నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, దీనికి మద్దతుగా పలువురు డీఎంకే నాయకులు కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ కమల్ నాథ్ ఈ యాత్రను నిర్వహించలేకపోయినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే పలువురు ఇండియా కూటమి నేతలు తదుపరి సమావేశాన్ని పశ్చిమ బెంగాల్ లో నిర్వహించాలని సూచిస్తున్నారు.

### మళ్ళీ వచ్చేది కేసీఆరే..

బీఆర్ ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి కేటీఆర్ అన్నారు. కుల రహిత, వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా ఎదగాలనే ఆకాంక్ష. సీఎం కేసీఆర్ ది.. ఒక్క ఛాన్స్ ఇవ్వమంటున్నారు.. వాళ్లకు 55 ఏళ్లు అధికారం ఇచ్చారు.. గత ప్రభుత్వాలు కరెంటు, తాగు, సాగు నీరు ఇవ్వలేదు.. త్వరలోనే శుభవార్త వింటారు.. ఓట్ల కోసం గగిరెద్దుల్లా వస్తున్న వారిని నమ్ముదామా?.. మీకు ఎల్లవేళలా అండగా ఉండే నాయకుడు ఎమ్మెల్యే నరేందర్ ను గెలిపించుకోండి.. ఎలక్షన్ రాగానే పొలిటికల్ టూరిస్టులు వస్తారు అని మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు.

### నక్సలిజం మానవాళికి శాపం

వామపక్షాల భద్రత పరిస్థితి గణనీయంగా మెరుగుపడిందని అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2015లో ఎల్‌డబ్ల్యూఈని ఎదుర్కోవడానికి జాతీయ విధానం, కార్యాచరణ ప్రణాళికను ఆమోదించింది. భద్రతా చర్యలు, అభివృద్ధి జోక్యాలు, స్థానిక కమ్యూనిటీల హక్కులు, హక్కులను నిర్ధారించడం మొదలైన వాటితో కూడిన బహుముఖ వ్యూహాన్ని పాలసీ ఊహించిందని అధికారులు తెలిపారు. ఈ విధానాన్ని పటిష్టంగా అమలు చేయడం వల్ల దేశవ్యాప్తంగా వామపక్ష హింస క్రమంగా తగ్గుముఖం పట్టిందని ఆయన అన్నారు.వామపక్ష హింసలో భద్రతా బలగాలు, పౌరుల మరణాల సంఖ్య కూడా 2010తో పోలిస్తే 2022లో 90 శాతం తగ్గిందని ఆయన చెప్పారు. హెూం మంత్రిత్వ శాఖ రూపొందించిన డేటా ప్రకారం, 2004-2014 మధ్య వామపక్ష తీవ్రవాదానికి సంబంధించి 17,679 సంఘటనలు, 6,984 మంది మరణించారు. దీనికి విరుద్ధంగా, 2014 నుంచి 2023 వరకు (15 నుంచి జూన్ 23 వరకు) 7,649 లెఫ్ట్ వింగ్ తీవ్రవాద సంబంధిత సంఘటనలు, 2,020 మరణాలు సంభవించాయని డేటా చూపిస్తుంది.

### అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులతో సీఈసీ భేటీ

సీనియర్ సిటిజన్లు , గిరిజన సమూహాలకు ఓటింగ్‌ను సులభతరం చేయాలని, వారికి ఎన్నికల గురించి అవగాహన కల్పించాలని తెలిపింది. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని, సామాజిక మాధ్యమాలపై నిఘా పెట్టాలని ఆదేశించింది. పరిశీలకులు ఎన్నికల సంఘానికి కళ్లు, చెవులు లాంటివారని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచనలు చేసింది. అదేవిధంగా ఎన్నికల పరిశీలకులకు ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. కాగా ఇప్పటికే కేంద్ర ఎన్నికల బృందం ఈ రాష్ట్రాల్లో పర్యటించిన సంగతి తెలిసిందే. త్వరలోనే జరగనున్న 5 రాష్ట్రాల ఎన్నికల తేదీలను సీఈసీ ఖరారు చేయనుంది. అక్టోబర్ 8, అక్టోబర్ 10వ తేదీల్లో అధికారికంగా ప్రకటించే అవకా శాలున్నాయని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరంలో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ రెండో వారం నుంచి డిసెంబర్ మొదటి వారంవరకూఆయా రాష్ట్రాల ఎన్నికలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు సమాచారం.

### అభ్యర్థుల ప్రకటన మరింత ఆలస్యమేనా?




డిమాండ్ అధికంగా ఉండడంతో సీపీఐకి మునుగోడు, సీపీఎంకి హుస్నాబాద్ ఇవ్వడానికి కాంగ్రెస్ సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ కొత్తగూడెం పొత్తులో భాగంగా సీపీఎంకి ఇవ్వాల్సి వస్తే అక్కడ నుంచి పోటీ చేయనున్న పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి పాలేరుకు.. అక్కడ పోటీ చేయాలనుకుంటున్న తుమ్మలను ఖమ్మానికి మార్పు చేయాల్సి ఉంటుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కాంగ్రెస్ గెలుస్తుందని ప్రజల్లో ప్రచారం జరుగుతుండడంతో.. మరికొందరు పార్టీలోకి వచ్చేందుకు.. సిద్ధంగా ఉండడంతో చర్చల స్థాయిలో ఉన్నందున ఏదోకటి తేలేవరకు అభ్యర్థుల ప్రకటన జాప్యం జరగనుందని తెలుస్తోంది. దసరా నవరాత్రుల సమయంలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తారని.. కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలుస్తోంది. మరోవైపు అభ్య ర్థుల ప్రకటన వెలువడిన వెంటనే.. తలెత్తే అసంతృప్త జ్వాలలను విజయవంతంగా చల్లార్చేందుకు కాంగ్రెస్ పార్టీ భారీ కసరత్తు చేస్తోంది. 119 నియోజకవర్గాలకు అభ్యర్థుల ప్రకటన జరిగిన మరుక్షణమే అసంతృప్తులను ఓదార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టేందుకు కాంగ్రెస్‌భారీప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఏ ఒక్కరు కూడా అసంతృప్తికి లోను అవ్వకూడదని.. ఏఐసీసీ భావిస్తోంది. అభ్యర్థుల గెలుపునకు ఆటంకం ఏర్పడుతున్నట్లు పార్టీ భావి స్తోంది. సీడబ్ల్యూసీ సమావేశాల సందర్భంగా 119 నియోజకవర్గాలలో బయట రాష్ట్రాల నుంచి వచ్చిన ముఖ్య నాయకుల పర్యటన నిర్వహింపజేసి.. ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు సోనియా గాంధీ ప్రకటించిన ఆరు హామీల గ్యారెంటీ కార్డు జనంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్ మినహా.. ఇతర రాష్ట్రాల నుంచి అనుభవం కలిగిన కాంగ్రెస్ నాయకులను తెలంగాణలో మోహరింప చేయనున్నారు. ఒక్కో నియోజకవర్గా నికి ఒక్కో ట్రబుల్‌షూటర్‌ను అందుబాటులో ఉంచి..అసంతృప్తి చెలరేగకుండా బుజ్జగింపుల ద్వారా నియంత్రించే ప్రక్రియకు శ్రీకారంచుట్టనున్నారు. మొదటి స్టేజీలోబయటనాయకుల వల్ల కాకుంటే..అప్పటికే ప్రాంతాలవారీగా రంగంలోకి దించిన నాయకుల ద్వారా బుజ్జగింపు కార్యక్రమం కొనసాగుతుంది. అందులో భాగంగానే 119 నియోజకవర్గాలలో 15 నియో జకవర్గాలనుఒక డివిజన్‌గా పరిగణించి.. ఒక్కో డివిజన్‌కు జయరాం రమేశ్, దిగ్విజయ సింగ్, వీరప్పమొయిలీ, అశోక్ చౌహాన్, పృథ్విరాజ్ చౌహాన్.. సుశీల్ కుమార్ షిండే తదితరు లను బరిలోకి దింపనున్నారు. కింది స్థాయిలో పరిష్కారంకానీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయనున్నారు.

### ఢిల్లీ పాలకులకు అధికారం అప్పగిస్తే తెలంగాణను ఆంధ్రాలో కలిపేస్తారు

**అభివృద్ధి, ఆహ్లాదం, ఆధ్యాత్మికతకు నెలవు కరీంనగర్**

**బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖల మంత్రి గంగుల**

కరీంనగర్,అక్టోబర్6 : కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మి వచ్చే ఎన్నికల్లో ఢిల్లీ నాయకులకు అధికారం అప్పగిస్తే పచ్చగా ఉన్న తెలంగాణను ఆంధ్రాలో కలిపేస్తారని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో శుక్రవారం పలు డివిజన్లలో వివిధ అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఉదయం కరీంనగర్ మండలంలోని మొగ్దుంపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 'సీఎం బ్రేక్ ఫాస్ట్' పథకాన్ని ప్రారంభించి, విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. గతంలో తెలంగాణ సంపాదన ఆంధ్రా పాలకులు దోచుకున్నారే తప్ప ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన వారికి రాలేదని అన్నారు. ఇప్పుడు పచ్చని తెలంగాణను దోచుకునేందుకు ఢిల్లీ పాలకులు మళ్లీ హైదరాబాద్‌లో పాగా వేస్తున్నారని హెచ్చరించారు. తెలంగాణను తిరిగి ఆంధ్రాలో కలిపేందుకు బీజేపీ ముసుగులో మాజీ సీఎం కిరణ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ ముసుగులో కేవీపీ, షర్మిల తెలంగాణలోకి వస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారంతా మన కేసీఆర్‌ను ఓడగొట్టి తెలంగాణను మళ్లీ దోచుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ చేతిలోనే తెలంగాణ క్షేమంగా ఉంటుందని, ఢిల్లీ పాలకుల చేతుల్లోకి మళ్లీ అధికారం వెళ్తే రాష్ట్రం అస్తవ్యస్తమై మళ్లీ గుడ్డిదీపం అవుతుందని మంత్రి గంగుల అన్నారు. కేసీఆర్‌ను కాదని బీజేపీ, కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే గతంలో ఏ అరిగోస పడ్డామో మళ్లీ ఆ పరిస్థితులు వస్తాయని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికలప్పుడు తప్ప మళ్ళీ ఎప్పుడూ కనిపించరని, ఎన్నికల వేళ కనిపించి మాయమయ్యే నాయకులు కావాలో లేక నిత్యం ప్రజల్లో ఉండి సమస్యలు పరిష్కరించే పాలకులు కావాలో ప్రజలే ఆలోచించుకోవాలని సూచించారు. అభివృద్ధి, ఆహ్లాదం, ఆధ్యాత్మికం కలిసి ఉన్నదే కరీంనగర్ అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

## నిరంతర విద్యుత్‌పై విపక్షాల రాజకీయం

**నిజాలు తెలుసుకుని మాట్లాడితే మంచిది**

**విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం**



హైదరాబాద్,అక్టోబర్6 : విద్యుత్ విషయంలో విపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ చేస్తున్న సవాళ్లకు జవాబివ్వడానికి తాము సిద్దంగా ఉన్నామని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. తమ ప్రధాన నినాదం కూడా రేపు ఇదేనని అన్నారు. కెసిఆర్ ఎంతో దూరదృష్టితో తీసుకున్న నిర్ణయం వెనక కఠోర పరిశ్రమ ఉందని అన్నారు. బజార్లో నిలబడి విద్యుత్ రావడం లేదని అనిపించగలరా అని విపక్షాలకు సవాల్ చేశారు. ఇకపోతే.. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని అధికారులు తెలిపారు. 2014లో తెలంగాణ తలసరి విద్యుత్ వినియోగం 1110 యూనిట్లు కాగా, 2021 నాటికి 2012 యూనిట్లకు చేరుకుంది. ప్రసార, పంపిణీ నష్టాలు 16.06 శాతం నుంచి 11.01 శాతానికి తగ్గాయి. రాష్ట్రం ఏర్పడే నాటికి సౌర విద్యుత్ సామర్థ్యం 73 మెగావాట్లు కాగా, ప్రస్తుతం 4950 మెగావాట్లకు చేరుకుంది. రైతులకు ఉచిత విద్యుత్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం 2017 నుండి ఇప్పటి వరకు 5,96,642 మంది ఎస్‌సి వినియోగదారులకు, 3,21,736 ఎస్‌టి వినియోగదారులకు నెలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది. దీనిని కాదనగలమా అని మంత్రి అన్నారు. వినియోగదారులకు సరఫరా చేయబడిన ఉచిత విద్యుత్ కోసం మొత్తం ఖర్చు రూ. 656 కోట్లు అయ్యిందన్నారు. అదే విధంగా దాదాపు 29,365 నాయీబ్రాహ్మణుల సెలూన్లు, 56,616 లాండ్రీ షాపులకు నెలకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పాటు 6667 పౌల్ట్రీ యూనిట్లు, 491 పవర్ లూమ్‌లకు యూనిట్‌కు రూ.2 సబ్సిడీతో సరఫరా చేసినట్లు తెలిపారు. రైతులకు 24 గంటల పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఫలితం దక్కాలంటే ఆటో స్టార్టర్లు వందశాతం తొలగించుకోవాల్సిన అవసరం ఉంది. మొదట్లో పుష్కలంగా నీళ్లు

పోసే బోర్లు పంట పొట్టకొచ్చేనాటికి భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల ఎండిపోయే పరిస్థితి వస్తుంది. కరెంటు అందుబాటులో ఉన్నా భూగర్భంలో నీరు లేక రైతులు నష్టపోవాల్సి వస్తున్నది. ఎక్కువ లోతున్న బోర్ల వల్ల తక్కువ లోతున్న బోర్లకు కూడా నష్టం వాటిల్లుతుంది. ఆటో స్టార్టర్లు పూర్తిగా తొలగించుకోకపోతే చివరికి 24 గం. కరెంటు సరఫరా ప్రతికూల ఫలితాలు ఇచ్చే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆటో స్టార్టర్లను తొలగించింది. రాష్ట్రం ఏర్పడే నాటికి 7,778 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఉండగా, సిఎం కెసిఆర్ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాల వల్ల ప్రస్తుతం ఆ సంఖ్య 18,567 మెగావాట్లకు చేరుకుంది. రాష్ట్రంలో ఇంధన రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.1,500 కోట్లు పెంచి రూ. 12,727 కోట్లు కేటాయించింది. విద్యుత్ రంగం, ట్రాన్స్‌మిషన్, పంపిణీని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ. 38,070 కోట్లు ఖర్చు ఆర్థిక ప్రగతికి సూచిక. 2014-15లో విద్యుత్ తలసరి వినియోగం 1,356 యూనిట్లు, 2021 -22 నాటికి ఇది 2,126 యూనిట్లకు పెరిగింది. దేశంలో తలసరి విద్యుత్ వినియోగం 1,255 యూనిట్లు. జాతీయ సగటు కంటే తెలంగాణ వినియోగం 69 శాతం ఎక్కువ. ఇవన్నీ కళ్లముందు కనిపిస్తున్న నిజాలన్నారు. దీనిని విస్మరించి రేవంత్ రెడ్డి లాంటి వాళ్లు చేసే విమర్శల్లో అర్థం లేదని జగదీశ్ రెడ్డి అన్నారు.

## కేసీఆర్ రంగారెడ్డి పర్యటన రద్దు..!

**సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ ప్రారంభించిన మంత్రులు**

హైదరాబాద్,అక్టోబర్6 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం' ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ హాజరుకాలేదు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని రావిర్యాల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం ఈ పథకాన్ని ప్రారంభించాలని కేసీఆర్ నిర్ణయించారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల సీఎం ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారు. ఈనేపథ్యంలో.. తెలంగాణ వ్యాప్తంగా పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని మంత్రి హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఒక్కో నియోజకవర్గానికి 119 పాఠశాలల్లో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో వైద్య, దేవాదాయ శాఖ మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. ముఖ్యమంత్రి బదులు మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో పనిచేస్తుందని హరీశ్ రావు అన్నారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో చదువుతున్న పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో లాంటి టిఫిన్ తింటారో అలాంటి టిఫిన్ అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు మంచి పౌష్టికాహారం ఇవ్వాలని సీఎం ఆలోచించారు. ఒకటి నుంచి పది వరకు పిల్లలకు ఉదయం అల్పాహారం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఏ సంక్షేమం అమలు చేసినా అందులో మానవీయ కోణం ఉంటుందన్నారు. కల్యాణలక్ష్మి పథకం ద్వారా తెలంగాణలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించామని గుర్తు చేశారు. కేసీఆర్ కిట్ ద్వారా ఆసుపత్రుల్లో 100 శాతం ప్రసవాలు జరుగుతున్నాయని, తద్వారా మాతా శిశు మరణాలు తగ్గుముఖం పడతాయన్నారు. అల్పాహారం ద్వారా డ్రాపౌట్స్ తగ్గుతాయని, పిల్లల్లో రక్తహీనత తగ్గుతుందని సీఎం చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వినియోగిస్తామన్నారు. 9, 10 ఏళ్ల పిల్లలకు మధ్యాహ్న భోజనం పెడుతున్నారని, చాలా రాష్ట్రాల్లో లేనివిధంగా తెలంగాణలోనూ అమలు చేస్తున్నారు. తెలంగాణలో ప్రభుత్వ విద్యావ్యవస్థను ఏ రాష్ట్రం పటిష్టం చేయలేదన్నారు. తెలంగాణలో వెయ్యి రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని గుర్తు చేశారు.దసరా సెలవుల తర్వాత అన్ని పాఠశాలల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పథకం అమలును పర్యవేక్షించే బాధ్యతను పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లకు, గ్రామీణ ప్రాంతాల్లో అదనపు కలెక్టర్లకు అప్పగిస్తారు. విద్యాశాఖ, పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు పథకాన్ని అమలు చేస్తున్నందుకు సీఎం కేసీఆర్‌కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలల్లో అల్పాహార పథకం అమలుతో 1 నుంచి 10వ తరగతి వరకు 20 లక్షల మందికి పైగా విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం, పౌష్టికాహారం అందించడం ద్వారా పిల్లల శారీరక ఎదుగుదల, తల్లిదండ్రులపై భారం తగ్గించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. . ఈ పథకాన్ని పొందుతున్న విద్యార్థుల వివరాలను మొబైల్ యాప్ మరియు ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ ద్వారా సేకరిస్తారు. ప్రతి 15 రోజులకు ఒకసారి అల్పాహారం నాణ్యతను ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు పరిశీలిస్తారని మంత్రి తెలిపారు.

### ఉద్యమ సమయంలో హనుమకొండ కదనరంగం

(మొదటిపేజీ తరువాయి)



మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలు రాగానే సంక్రాంతికి గంగిరెద్దులోళ్లు వచ్చినట్లు ప్రతిపక్షాలు వస్తాయి. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టు.. కేసీఆర్ పథకాలను కాపీకొట్టి, నాలుగు ఓట్లు డబ్బాలో వేయించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. చరిత్రలో వాస్తవాలు దాచిన దాగవు అని మంత్రి తెలిపారు. 1956లో హైదరాబాద్ సంస్థానం ఒక రాష్ట్రంగా ఉంటే.. బలవంతంగా తీసుకుపోయి ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్సే. 1968లో తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఖమ్మం, వరంగల్‌లో అందరూ కలిసి కదం తొక్కితే, ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడితే ఆ రోజు కర్కశకంగా 370 మంది పిల్లల్ని పిట్టల్లా కాల్చి చంపింది కాంగ్రెస్ పార్టీనే. తెలంగాణ ప్రజలు 1971లో మర్రి చెన్నారెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రజా సమితికి ఆనాటి పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాలకు గానూ 11 స్థానాలను గెలిపించారు. మొత్తం భారతదేశానికి వినపడేటట్టు తీర్పు ఇచ్చారు. మా తెలంగాణ మాకు ఇవ్వాలని ఇందిరా గాంధీని డిమాండ్ చేశారు. మళ్లీ మోసం చేసి 11 మంది ఎంపీలను కాంగ్రెస్‌లో కలుపుకున్నారు. తెలంగాణ వాదాన్ని తొక్కేశారు. మళ్లీ 30 ఏండ్ల తర్వాత గులాబీ జెండా 2001లో ఎగిరితే.. మళ్లీ అదిరిపోయి తెలంగాణ నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ అందిపుచ్చుకుంది. తెలంగాణ ఇస్తామని 2004లో మాటిచ్చింది. తెలంగాణ తప్పకుండా ఇస్తామని నమ్మబలికి పొత్తు పెట్టుకుంది. అలా 2004 నుంచి 2014 వరకు పదేండ్లు సావగొట్టింది. వేల మంది చావులను కండ్ల చూసింది. మీ అందరి పోరాటంతో ప్రజాశక్తి ముందు తలవంచక తప్పని పరిస్థితి వస్తే అనివార్యంగా కాంగ్రెస్, బీజేపీ కలిసొచ్చాయి. విధి లేని పరిస్థితుల్లోనే తెలంగాణ జపం చేశారని కాంగ్రెస్, బీజేపీపై కేటీఆర్ ధ్వజమెత్తారు.

## 119 నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారానికి సిద్ధమైన కాంగ్రెస్

- **ఈనెల 14 నుంచి కాంగ్రెస్ బస్సు యాత్ర**
- **18న రాష్ట్రానికి రాహుల్ గాంధీ రాక**
- **మూడురోజులపాటు బస్సు యాత్రలో పాల్గొనే అవకాశం**



హైదరాబాద్,అక్టోబర్6 : రాష్ట్రంలో ఈ నెల 14, 15 తేదీల్లో బస్సు యాత్ర మొదలు పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సమాయత్తం అవుతోంది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు చేపడుతున్న బస్సు యాత్రను.. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ ప్రారంభించనున్నారు. ఈనెల 18, 19, 20 తేదీల్లో రాహుల్ గాంధీ బస్సు యాత్రలో పాల్గొంటారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈనెల 14,15 తేదీల్లో బస్సు యాత్ర మొదలు పెట్టేందుకు ప్లాన్ చేసుకుంది. ఈ బస్సు యాత్ర ద్వారా ఇప్పటివరకు ప్రకటించిన యువ డిక్లరేషన్, వ్యవసాయ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, చేయూత పెన్షన్ పథకం, ఆరు హామీల గ్యారంటీ కార్డులను జనాల్లోని తీసుకెళ్లనున్నారు. రోజుకు ఐదు నుంచి ఆరు నియోజకవర్గాల్లో బస్సు యాత్ర ద్వారా ప్రచారం చేసేటట్లు రూట్ మ్యాప్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం సిద్ధం చేస్తుంది. దాదాపు 119 అసెంబ్లీ నియోజకవర్గాల ను చుట్టి వచ్చేటట్లు ప్రణాళికలు ఖరారు చేస్తున్నారు. ప్రతిచోట కార్నర్ సమావేశాలు నిర్వహణకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేసే కార్యక్రమం కొనసాగుతోంది. నియోజకవర్గాలపై పూర్తిస్థాయిలో పట్టుండే ప్రదేశాలను ఎంపిక చేసే బాధ్యతలను ఆయా జిల్లా అధ్యక్షులకు ఇచ్చారు. నియోజకవర్గాల వారీగా ఆయా ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని..

ఓటర్లను ఆకర్షించే విధంగా నాయకుల ప్రసంగాలు ఉండేటట్లు జాగ్రత్త వహిస్తున్నారు. ఈ బస్సు యాత్రలో కాంగ్రెస్ అగ్రనేతలు ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో పాటు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, స్టార్ క్యాంపెయినర్లు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డితో పాటు ముఖ్య నాయకులు పాల్గొననున్నారు. ఈనెల 14,15 తేదీలతో ప్రియాంక గాంధీ బస్సు యాత్రను రాష్ట్రానికి వచ్చి ప్రారంభించనున్నారు. రెండు, మూడు రోజుల రాష్ట్రంలో ఆమె పర్యటన ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 18,19,20 తేదీల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బస్సు యాత్రలో పాల్గొంటారని కాంగ్రెస్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. అదే విధంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే, జాతీయ నాయకులు జయరాం రమేశ్, దిగ్విజయ్ సింగ్ వంటి ప్రముఖులు కూడా ఈ యాత్రలో పాల్గొనేటట్లు రూపకల్పన చేస్తున్నారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు హామీల గ్యారెంటీ కార్డు ఇప్పటికే క్షేత్రస్థాయికి నేతలు తీసుకెళ్తున్నారు. బస్సు యాత్రలో భాగంగా.. బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేపట్టే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ.. ఓటర్లను తనువైపు తిప్పుకునే ప్రయత్నం కాంగ్రెస్ చేయనుంది. బస్సు యాత్ర తేదీలతో పాటు అగ్ర నాయకుల పర్యటనలు అధికారికంగా వెలువడాల్సి ఉంది.

## విద్యావ్యవస్థలో సమూల మార్పులు

- **తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల చదువులకు ప్రోత్సాహం**
- **ఈ పథకం ద్వారా 20 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి : మంత్రి హరీశ్‌రావు**





రంగారెడ్డి,అక్టోబర్6 :ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ కార్యక్రమం చేసినా దానివెనక మానవీయ కోణం ఉంటుందని మంత్రి హరీశ్ రావు అన్నారు. బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం పేద పిల్లలకు వరమని చెప్పారు. దేశంలో ఇలాంటి అల్పాహార పథకం ఎక్కడాలేదన్నారు. ఇంగ్లిష్ మీడియంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. వెయ్యి గురుకులాలు ఉన్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఆడపిల్ల చదువుకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా 20 లక్షల మంది విద్యార్థులకు లబ్ధిచేకూరుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల తరుపున సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని మంత్రి చెప్పారు. దేశంలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని, ఇది విద్యావ్యవస్థలో సమూల మార్పుతెస్తుందన్నారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న అన్ని పథకాలు సూపర్ హిట్ అని, ఒక పథకం అమలుచేసే ముందు ప్రజాకోణంలో ఆలోచిస్తారని చెప్పారు. అందుకే అవి విజయవంతం అవుతున్నాయని, సామాజిక మార్పునకు కారణమవుతున్నాయని తెలిపారు. కళ్యాణ లక్ష్మి రూ.లక్ష ఇచ్చే పథకం మాత్రమే కాదని, అది బాల్య వివాహాలను తగ్గించిందని చెప్పారు. చట్టాలతో సాధ్యంకానిది ఒక పథకం చేసిందన్నారు. కేసీఆర్ కిట్ 16 వస్తువులు ఇచ్చే పథకం మాత్రమే కాదు.. వంద శాతం ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు జరుగుతున్నాయని వెల్లడించారు. మిషన్ భగీరథతో సురక్షిత తాగునీరు అందుతున్నదని, తద్వారా సీజనల్ వ్యాధులు తగ్గుముఖం పట్టాయన్నారు. ఇప్పుడు సీఎం బ్రేక్‌ఫాస్ట్ కేవలం విద్యార్థుల కడుపు నింపే కార్యక్రమం మాత్రమే కాదని.. స్కూల్స్‌లో డ్రాప్ ఔట్స్ తగ్గించి, బడి బాట పట్టించి, విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పు తెచ్చే పథకమని చెప్పారు. 9, 10 తరగతుల విద్యార్థులకు దేశంలో మనం మాత్రమే భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. దసరా తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు అవుతుందని మంత్రి హరీశ్ తెలిపారు. మానవీయ కోణంలో పేద విద్యార్థులకు ప్రవేశపెట్టిందే సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకమని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామని వెల్లడించారు. విద్యాశాఖపై ప్రత్యేక శ్రద్ధవహిస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# నాణ్యమైన విద్యుత్ నిరంతర విద్యుత్ ప్రగతికి సంకేతం

తెలంగాణలో నిరంతర విద్యుత్ అన్నది ఒక విప్లవం. నిరంతర విద్యుత్ ఒక సస్య విప్లవం..ఓ సామాజిక విప్లవం..ఓ పారిశ్రామిక విప్లవం...ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ సాధించిన ప్రగతి కళ్లకు కనిపిస్తుంది. ఈ విషయంలో దేశంలోనే విద్యుత్ రంగం అగ్రగామిగా తెలంగాణ నిలుస్తుంది. వ్యవసాయ రంగానికి కూడా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా ఇవ్వడం ద్వారా తెలంగాణ కొత్త చరిత్ర సృష్టించింది. ఇప్పటి వరకు ఈ ఘనతను ఏ రాష్ట్రం కూడా సాధించలేదు. ఇది ఎవరన్నా..కాదన్నా పచ్చి నిజం. కరెంట్ రావడం లేదు..తీగలు పట్టుకుంటారా అంటూ ఈ మధ్య సాగుతున్న సవాళ్లు చూస్తుంటే.. మనమంతా ఓ సారి గతాన్ని తలచుకోవాలి. కెసిఆర్‌తో మనకు విభేదాలు ఉండవచ్చు.. ఆయనంటే మనకు ద్వేషం ఉండవచ్చు.. ఆయనంటే ఇష్టం లేకపోవచ్చు..కానీ విద్యుత్ సరఫరా జరగడం లేదన్న వాదనలో మాత్రం నిజం లేదు. ఏ పారిశ్రామిక వేత్తను పిలిచినా..రైతును పిలిచి అడిగినా..గృహిణులు ఎవరిని అడిగినా విద్యుత్ రావడం లేదని కానీ..అందడం లేదని కానీ చెప్పగలరా..అన్నదే ప్రశ్న. నిజంగా ఈ విషయంలో తెలంగాణ ప్రజలు చేసుకున్న అదృష్టం. మిక్సీల కోసం టైమ్ చూసుకోవడం లేదు. జిరాక్స్ సెంటర్లు మూతపడడం లేదు. పరిశ్రమల వాళ్లు ధర్నాలు చేయడం లేదు. పంపులు ఆగాయని రైతుల గగ్గోలు లేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు రోజుకి నాలుగు నుండి ఎనిమిది గంటల పాటు విద్యుత్ కోతలు చూసాం. పారిశ్రామిక రంగానికి వారానికి రెండుసార్లు పవర్ హాలిడేలు ఉండేవి. వ్యవసాయ రంగానికి గతంలో నాలుగు నుంచి ఆరు గంటల వరకు మాత్రమే విద్యుత్ సరఫరా అయ్యేది. 2014కి ముందు ట్రాన్స్‌ఫార్మర్లు పేలడం, మోటార్లు దగ్ధం కావడం వంటి ఫిర్యాదులు సర్వసాధారణ విషయం. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో పాము కాటు, విద్యుదాఘాతానికి గురై రైతులు మరణించిన సంఘటనలు అనేకం. ఇంతటి మహత్తు తెలంగాణ విద్యుత్‌కు మాత్రమే ఉంది. పక్కనే ఉన్న ఆంధ్రాలో విద్యుత్ రావడం లేదన్న విమర్శలు గుర్తించాలి. దేశంలో అనేక రాష్ట్రాల్లోనూ ఇదే సమస్య ఉంది. నిరంతర విద్యుత్ అందించడం అంటే ప్రగతివైపు తోసుకుని వెళ్లడమన్నది గుర్తించాలి. పొరపాట్లు లేవని అనడం లేదు..కానీ విద్యుత్ రావడం లేదన్నదే సరికాదు. నిజానికి తెలంగాణ చరిత్ర తీసుకుంటే దశాబ్దాల తరబడి రైతులు కరెంట్ గోస లు అనుభవించారు. తెలంగాణ వస్తే ఈ ప్రాంతం అంతా అంధకారం అవుతుందని ఏకంగా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రే శాపనార్థాలు పెట్టారు. రైతుల తలరాతను మార్చగలనన్న సంకల్పం ఉంటే నిరంతర విద్యుత్ సాధ్యమే అని కెసిఆర్ నిరూపించారు. రాజకీయక సంకల్పం ఉంటే ఎంతటి సమస్య అయినా తలవంచక తప్పదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా కరెంట్ కష్టాలు కొనసాగడం అర్థరహిత మని భావించిన ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యుత్ సరఫరా మెరుగుదలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు నాణ్యమైన విద్యుత్ సరఫరాలను అనుభవిస్తున్నమంతా దీనిని అంగీకరించాల్సిందే. నిజానికి రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వడం గొప్ప ఆలోచన. రైతులకు మేలు చేయడం కన్నా మించిన సంతృప్తి మరొకటి ఉండదు. రైతులతో పాటు అన్ని వర్గాలకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా జరుగుతున్నది.

నేడు యావత్ దేశంలో కరెంటు కోతలు లేని ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా విద్యుత్ సంస్థలు, ఉద్యోగులు నిరంతరంగా శ్రమిస్తున్నారు. ఇందుకు విద్యుత్ శాఖను అభినందించాల్సిందే. దాని ఫలితంగానే ఇప్పుడు అన్ని రంగాలకు 24 గంటల పాటు నిరంతరాయ విద్యుత్ అందించే రాష్ట్రంగా తెలంగాణ దేశంలో ముందున్నది. ఈ ప్రయోగాన్ని కనీసం పరిశీలించి..అమలు చేయాలని పక్క రాష్ట్రం ఎపి ప్రయత్నం చేయలేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా ప్రయత్నించలేదు. విద్యుత్ సరఫరా మెరుగ్గా ఉంటేనే పరిశ్రమలు నిలుస్తాయి...తరలివస్తాయి..పారిశ్రామికాభివృద్ధి జరుగుతుంది. ఇదే కెసిఆర్ ఆలోచన. అందుకే ఇవాళ తెలంగాణ పారిశ్రామిక పురోగతిలో విద్యుత్ కీలక భహూమిక పోషిస్తోంది. అలాగే రైతులకు సాగునీరు, ప్రజలకు మంచినీరు ఇవ్వడం సాధ్యమవుతుంది. విద్యుత్ తోనే అభివృద్ధి, జీవితాలు ఆధారపడి ఉన్నాయి. అందుకే ప్రస్తుత అవసరాలు తీరడంతో పాటు భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు విద్యుత్ ఉత్పత్తి పెంచుకునేలా.. కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో రాష్ట్రంలో 26.96 లక్షల మంది రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని గర్వంగా చెప్పుకో వాలి. ఎత్తిపోతల పథకాలకు, మిషన్ భగీరథకు, కొత్తగా వచ్చే పరిశ్రమలకు అవసరమైన కరెంటు సరఫరా కోసం పక్కా ప్రణాళికతో విద్యుత్ సంస్థలు ముందుకు పోతున్నాయి. భవిష్యత్తులో మరో 13 వేల మెగావాట్ల విద్యుత్ సమకూర్చుకోవడం కోసం కొత్త విద్యుత్తు కేంద్రాలను నిర్మిస్తున్నారు. దీంతో 2022 నాటికి తెలంగాణలో 28 వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. అంతేగాకుండా రాష్ట్రంలోని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు సరఫరా, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గత ఎనిమిదేళ్ల లో చేస్తున్న కృషి అమోఘం.

పెడుతున్న ఖర్చులను లెక్కచేయకుండా తెలంగాణ భవిష్యత్ తరాలకు నిరంతర విద్యుత్ హామీకి బాటలు వేశారు. తెలంగాణ విద్యుత రంగం చేసిన,చేస్తున్న ప్రయోగాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అనడంలో సందేహం లేదు.

## భారత స్వాతంత్ర్య సమరంలో సమిధలైన త్రిమూర్తులు

### అక్టోబర్ 7...భగత్ సింగ్, సుఖదేవ్, రాజగురులకు ఉరి శిక్ష ఖరారైన దినం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ (లాలా లజపత్ రాయ్) కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయారు.

ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించుకున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు.



I hereby certify that the sentence of death passed on Bhagat Singh has been duly executed, and that the said Bhagat Singh was accordingly hanged by the neck till he was dead, at Lahore C. Jail on Monday the 23rd day of March 1931; that the body remained suspended for a full hour, and was not taken down until life was ascertained by a medical officer to be extinct; and that no accident, error or other misadventure occurred.

Superintendent of the Jail at

లాలా లజ్‌పత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928లో భారత్ లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్‌ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. '%ఝొతీతీఝత్ శీట జుఇవఎబ్అశీఅ ాఅ ావత్వఅఎవ ాట ఙమ్ఫ్ష్ట్ర%' అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహోర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు.

1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ ఇలా శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింహ్ 2. సుఖఃదేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీలాల్ 2. మహావీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్నాథ్ తివారిలకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే

అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణ లో ఉన్నవారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహోర్ లోని సెంట్రల్ జైలు లో వినిపించారు.

తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయకుండా కాల్పుల బృందం చేత హతమార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతంకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయన్ను ఉరితీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు.

మార్చి 23న ఉరితీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరితీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని..సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లాలోని హుస్సేనివాలా వద్ద నేషనల్ మెమోరియల్ ఉంది. లాహోర్ జైలులో ఉరిశిక్ష తరువాత, శివరామ్ రాజ్‌గురు, భగత్ సింగ్, సుఖ్‌దేవ్ థాపర్ మృతదేహాలను రహస్యంగా అక్కడికి తీసుకు వచ్చారు. వాటిని అధికారులు అక్కడే దహనం చేశారు. ప్రతి సంవత్సరం మార్చి 23 న, అమరవీరుల దినోత్సవం (షాహీద్ దివాస్)నాడు ముగ్గురు విప్లవకారులను జ్ఞాపకం చేసుకుంటారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# ఆరు ప్రశ్నలు



భువనగిరి రాజ్యాన్ని విజయశేఖరుడు అనే రాజు పరిపాలిస్తున్నాడు.అతని మంత్రి పేరు సుదర్శనుడు. తమ రాజ్యంలో న్యాయాధికారి పదవికి తగిన న్యాయమూర్తిని ఎంపిక చేసేపని తన మంత్రి సుదర్శనుడికి అప్పగించాడు రాజు విజయ శేఖరుడు. న్యాయమూర్తి పదవికి అర్హులైన ఇరువురి యువకులతో రాజసభలో ఉన్న మంత్రి మొదటి యువకుని ఉద్దేశించి "నాయనా నేను నీకు మూడు ప్రశ్నలు వేస్తాను. మొదటి ప్రశ్న పండుగాఉండి కాయగా మారేది ఏది ?"అన్నాడు." మంత్రివర్యా! కాయగాఉండి పండుగా మారడం ప్రకృతినైజం పండుగాఉండి కాయగా మారడం అసంభవం " అన్నాడు మొదటి యువకుడు.

"రెండవప్రశ్న కాయగాఉండి పూవ్వుగా మారేది ఏది ? " అన్నాడు మంత్రి.

"మంత్రివర్యా! ఈసృష్టిలో ఏదైనా పువ్వుగాపుట్టి కాయగా మారుతుంది. కాయగా ఉండి పువ్వుగా రూపాంతరం కావడం సాధ్యంకాదు "అన్నాడు ఆ యువకుడు.

" మూడవప్రశ్న వేళ్ళు లేకుండా గోళ్ళు మెలచే ప్రాణిఏది ?" అన్నాడు మంత్రి."

వేళ్ళేలేనప్పుడు గోళ్ళు మొలవడం ఎలా సంభవం?. అది జరగనిపని " అన్నాడు యువకుడు. రెండో యువకుని వద్దకు వెళ్ళిన మంత్రి " నాయనా! ఆ యువకుడిని నేను అడిగిన మూడు ప్రశ్నలకు సమాధానం నువ్వు చెప్పగలవా ? " అన్నాడు.

" చిత్తం మంత్రివర్యా! మొదటి ప్రశ్నకు సమాధానం నిమ్మపండు అది పండుగావచ్చి ఊరగాయగా మారుతుంది. రెండోప్రశ్నకు సమాధానం టెంకాయ. కాయగా పిలవబడినా కొన్నిసార్లు తన లోపల పువ్వును చూపించగలుగుతుంది. మూడవ ప్రశ్నకు సమాధానం ఏనుగు దాని కాళ్ళకు గోళ్ళు ఉంటాయి కాని దాని కాలికి వేళ్ళు ఉండవు" అన్నాడు రెండో యువకుడు. అతడి సమాధానాలకు రాజు ఎంతో సంతృప్తి చెంది ఇలా అన్నాడు.

"మంత్రివర్యా! తమరు ఆసీనులు అవ్వండి. ఈ యువకునికి మేము మూడుప్రశ్నలు వేస్తాము. తగిన సమాధానం చెప్పగలిగితే న్యాయమూర్తి పదవి ఇతనికే దక్కుతుంది అన్నాడు.

"నాయనా మొదటి ప్రశ్న నా శరీరమంతా వెంట్రుకలు ఉండి నా అరచేతులలో వెంట్రుకలు ఎందుకు లేవో చెప్పగలవా ? "అన్నాడు. " ప్రభూ తమరు బాల్యం నుండి అంటే తమరు యువరాజుగా దానధర్మాలు విపరీతంగా రెండుచేతులతో చేయడంవలన ఆ ఒరిపిడికి తమ అరచేతుల్లోని వెంట్రుకలు పూర్తిగా రాలిపొయ్యాయి" అన్నాడు. యువకుడు. "భేష్! తెలివైనవాడవే. నాకు దానంచేయడం వలన అరచేతిలో వెంట్రుకలు రాలిపోయ్యాయి. మరి నీ అరచేతుల్లోని వెంట్రుకలు ఏమయ్యాయి ? " అడిగాడు రాజు. "ప్రభు! తమ తండ్రిగారితో పాటు తమరి దానాలు అందుకుని అవి లెక్కించి మూటలు కట్టడం వలన ఆ రాపిడికి నా అరచేతి వెంట్రుకలు రాలిపోయాయి" అన్నాడు ఆ యువకుడు. "చివరిగా మూడవప్రశ్న. దానం ఇవ్వడం వలన నాకు, దానం పొందడం వలన నీకు అరచేతిలో వెంట్రుకలు రాలి పోయాయి సరేబీ మనసభలో ఉన్న వారందరికి అరచేతిలో వెంట్రుకలు ఎందుకు రాలిపోయినవో తెలియజేయి" అన్నాడు రాజు. "ప్రభు తమ తాతగారు, తమ తండ్రిగారు, తమరు చేస్తు వచ్చిన దానాలను చూసిన వీరంతా తమకు ఆ అదృష్టం ఎప్పుడు వస్తుందో కదా! అని చేతులు నలుపుకోవడంతో వారి అరచేతుల్లో వెంట్రుకలు రాలిపొయ్యాయి" అన్నాడు యువకుడు. "భేష్ నీ సమయస్ఫూర్థి, తెలివితేటలు అభినందనీయం. న్యాయమూర్తి పదవికి అర్హుడవే." అన్నాడు మహారాజు.

**డా.బెల్లంకొండ, డా.దార్ల**
**చిలకలూరిపేట- 522 616**

# చంద్రబాబు అరెస్ట్ తాత్కాలికమే

### చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనలు

### ఉమ్మడి జిల్లాలో కొనసాగుతున్న ఆందోళనలు



రాజమండ్రి,అక్టోబర్6 : చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారానికి 24వ రోజుకు చేరుకున్నాయి. ఉమ్మడి జిల్లాలో పలు ప్రాంతాల్లో నిరసనలు, ధర్నాలు కొనసాగుతున్నాయి. టీడీపీ పట్టణ అధ్యక్షుడు కడియాల రాఘవన్ తదితరులు దీక్షలు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి చేస్తున్న కక్షపూరిత రాజకీయా లకు కాలం చెల్లే రోజులు దగ్గర పడ్డాయని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరశిస్తూ టీడీపీ శ్రేణులు నిర్వహించిన కాగడాల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, తెలుగు మహిళలు గ్రామంలోని ప్రధాన వీధులగుండా నిరశన ప్రదర్శన నిర్వహించి వైసీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారంటూ పలుచోట్ల ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబును రాజకీయ కక్షలతో అరెస్టు చేశారంటూ మహిళా నేతలతో కలసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఏవిధమైన ఆధారాలు లేక పోయినప్పటికీ అన్యాయంగా చంద్రబాబును అరెస్టు చేశారని ప్రజలకు వివరించారు. పలు గ్రామాల్లో రైతులు, మహిళలు చేపట్టిన నిరసన రిలే నిరాహార దీక్షల్లో ప్రజలు పాల్గొన్నారు. రైతులు, మహిళలు పాల్గొన్నారు. టీడీపీకి చెందిన మహిళలు నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేయడంతో శాంతియుతంగా నిరసన తెలుపుతున్నాం.. నిరసన కార్యక్రమాలకు అడ్డుపడడం సరికాదంటూ పోలీసు హెచ్చరికలను తోసిపుచ్చారు. రాజకీయకక్షతో చంద్రబాబును అరెస్ట్ చేశారని ఆరోపించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో మేము సైతం అంటూ మహిళలు ప్లకార్డులు ప్రదర్శించి, సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. పలువురు మహిళలు మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్ సభలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేసిందని, దీనికి రానున్న ఎన్నికల్లో మహిళలు తగిన బుద్ధి చెబుతార న్నారు. ప్రజలంతా జగన్ అరాచక పాలనను గమనిస్తున్నారని తెలిపారు. న్యాయపో రాటం చేస్తున్న టీడీపీ, జనసేన కార్యకర్తపై జగన్ ప్రభుత్వం కక్షపూరిత చర్యలు సరి కావన్నారు. ప్రజాస్వామ్యాన్ని వైసీపీ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నారాచంద్రబాబుపై కుట్రలుపన్ని అక్రమకేసులు బనాయించారని విమర్శించారు. గ్రామాల్లో చంద్రబాబు అక్రమ అరెస్టుకు పెద్దఎ త్తున మహిళలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని మహిళ ఆధ్వర్యంలో బస్సుయాత్ర కూడా చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలవద్దకు మహిళలు సమిష్టిగా వెళ్లి సంఘీభావం తెలుపుతామన్నారు.

# నిరంతర విద్యుత్‌పై విపక్షాల రాజకీయం

### నిరంతర విద్యుత్‌పై విపక్షాల రాజకీయం

### నిజాలు తెలుసుకుని మాట్లాడితే మంచిది

### విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం



హైదరాబాద్,అక్టోబర్6 : విద్యుత్ విషయంలో విపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ చేస్తున్న సవాళ్లకు జవాబివ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. తమ ప్రధాన నినాదం కూడా రేపు ఇదేనని అన్నారు. కెసిఆర్ ఎంతో దూరదృష్టితో తీసుకున్న నిర్ణయం వెనక కఠోర పరిశ్రమ ఉందని అన్నారు. బజార్లో నిలబడి విద్యుత్ రావడం లేదని అనిపించగలరా అని విపక్షాలకు సవాల్ చేశారు. ఇకపోతే.. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని అధికారులు తెలిపారు. 2014లో తెలంగాణ తలసరి విద్యుత్ వినియోగం 1110 యూనిట్లు కాగా, 2021 నాటికి 2012 యూనిట్లకు చేరుకుంది. ప్రసార, పంపిణీ నష్టాలు 16.06 శాతం నుంచి 11.01 శాతానికి తగ్గాయి. రాష్ట్రం ఏర్పడే నాటికి సౌర విద్యుత్ సామర్థ్యం 73 మెగావాట్లు కాగా, ప్రస్తుతం 4950 మెగావాట్లకు చేరుకుంది. రైతులకు ఉచిత విద్యుత్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం 2017 నుండి ఇప్పటి వరకు 5,96,642 మంది ఎస్‌సి వినియోగదారులకు, 3,21,736 ఎస్‌టి వినియోగదారులకు నెలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది. దీనిని కాదనగలమా అని మంత్రి అన్నారు. వినియోగదారులకు సరఫరా చేయబడిన ఉచిత విద్యుత్ కోసం మొత్తం ఖర్చు రూ. 656 కోట్లు అయ్యిందన్నారు. అదే విధంగా దాదాపు 29,365 నాయీబ్రాహ్మణుల సెలూన్లు, 56,616 లాండ్రీ షాపులకు నెలకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పాటు 6667 పౌల్ట్రీ యూనిట్లు, 491 పవర్ లూమ్‌లకు యూనిట్‌కు రూ.2 సబ్సిడీతో సరఫరా చేసినట్లు తెలిపారు. రైతులకు 24 గంటల పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఫలితం దక్కాలంటే ఆటో స్టార్టర్లు వందశాతం తొలగించుకోవాల్సిన అవసరం ఉంది. మొదట్లో పుష్కలంగా నీళ్లు పోసే బోర్లు పంట పొట్టకొచ్చేనాటికి భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల ఎండిపోయే పరిస్థితి వస్తుంది. కరెంటు అందుబాటులో ఉన్నా భూగర్భంలో నీరు లేక రైతులు నష్టపోవాల్సి వస్తున్నది. ఎక్కువ లోతున్న బోర్ల వల్ల తక్కువ లోతున్న బోర్లకు కూడా నష్టం వాటిల్లుతుంది. ఆటో స్టార్టర్లు పూర్తిగా తొలగించుకోకపోతే చివరికి 24 గం. కరెంటు సరఫరా ప్రతికూల ఫలితాలు ఇచ్చే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆటో స్టార్టర్లను తొలగించింది. రాష్ట్రం ఏర్పడే నాటికి 7,778 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఉండగా, సిఎం కెసిఆర్ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాల వల్ల ప్రస్తుతం ఆ సంఖ్య 18,567 మెగావాట్లకు చేరుకుంది. రాష్ట్రంలో ఇంధన రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.1,500 కోట్లు పెంచి రూ. 12,727 కోట్లు కేటాయించింది.

విద్యుత్ రంగం, ట్రాన్స్‌మిషన్, పంపిణీని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ. 38,070 కోట్లు ఖర్చు ఆర్థిక ప్రగతికి సూచిక. 2014-15లో విద్యుత్ తలసరి వినియోగం 1,356 యూనిట్లు, 2021-22 నాటికి ఇది 2,126 యూనిట్లకు పెరిగింది. దేశంలో తలసరి విద్యుత్ వినియోగం 1,255 యూనిట్లు. జాతీయ సగటు కంటే తెలంగాణ వినియోగం 69 శాతం ఎక్కువ. ఇవన్నీ కళ్లముందు కనిపిస్తున్న నిజాలన్నారు. దీనిని విస్మరించి రేవంత్ రెడ్డి లాంటి వాళ్లు చేసే విమర్శల్లో అర్థం లేదని జగదీశ్ రెడ్డి అన్నారు.

## ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత



**కోరుట్ల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ వారి ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేశారు. ఈ రెండు క్లబ్బుల యొక్క కోశాధికారులు లయన్ కొండబత్తిని అనంత కృష్ణ ప్రసాద్ - రాధిక చిన్న కుమారుడు అయిన చిరంజీవి విక్రమాదిత్య జన్మదినం పురస్కరించు కొని అయ్యప్ప దేవాలయం గుట్ట దగ్గరలో గల ఎంపిపిఎస్, మార్కండేయ వీధి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల అవసరార్థం ఒక వాటర్ ఫిల్టర్ ను స్కూల్ కి బహూకరించడం జరిగింది. ఈ సంధర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీరాబాయి, ఉపాద్యాయులు సతీశ్ గౌడ్ మాట్లాడుతూ పరిశుద్ధమైన జలం తో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, ఇట్టి వాటర్ ఫిల్టర్ వల్ల వారికి ఎంతో ఉపయోగం కలుగుతుందని చెప్పారు. అడగ్గానే ఇట్టి వాటర్ ఫిల్టర్ స్కూల్ కి అందించినందుకు వార్డు కౌన్సిలర్ గందం గంగాధర్ లయన్స్ క్లబ్బు సభ్యులకు కృతజ్ఞతలు తెలియ చేస్తూ అందరినీ అభినందించారు. క్లబ్బు ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని, మరెందరికో మార్గం చూపించాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రెండు క్లబ్బుల అధ్యక్షులు వనపర్తి చంద్ర మోహన్ - రమ్య, జిల్లా నాయకులు గుంటుక చంద్ర ప్రకాష్, అల్లాడి ప్రవీణ్ కుమార్, పోతని ప్రవీణ్ కుమార్, కనపర్తి శ్రీనివాస్, గుంటుక మహేశ్, పడాల నారాయణ గౌడ్, నల్ల గంగాధర్, స్వామి మరియు ఉపాద్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మలేషియాకు వెళ్లి జైలు పాలైన ముగ్గురు యువకులు

### ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని ఎన్నారై సెల్ టిపిసిసి డా. షేక్ చాంద్ పాషా వినతి



**జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** ఉపాధి నిమిత్తం కొరకు మలేషియా దేశం కు నిరుద్యోగ యువత వెళ్లడం జరుగుతుంది. ఏజెంట్ మాటలు నమ్మి లక్ష నుండి లక్షా ఎనభై వేల వరకు వసూలు చేసి ఏజెంట్లు ఎంప్లాయ్మెంట్ వీసా అని చెప్పి టూరిస్ట్ విధాలు చేతుల్లో పెట్టి అక్రమ మార్గాలను తరలిస్తున్న గుట్టు బయటపెట్టిన ఎన్నారై టిపిసిసి కన్వీనర్ షేక్ చాంద్ పాషా ఈరోజు గాంధీభవన్లో ప్రెస్మీట్లో మాట్లాడుతూ.... పలు విషయాలు తెలిపారు విషయము ఏమనగా గత 8 నెలలు క్రితం మలేషియా వెళ్ళిన మారిశెట్టి తిరుపతి ధర్మపురి మండలం గ్రామం దమ్మన్నపేట చెన్నై నుండి థైలాండ్ కి వెళ్లి రోడ్డు మార్గంలో వెళ్తూ మలేషియా బార్డర్లో పట్టుబడి జైలు పాలయ్యారు. తనతో పాటు 11 మంది ఇంకా ఉన్నారని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తన పెద్ద కుమారుడు వినయ్ ఏజెంట్ను ఎన్నిసార్లు అడిగినా స్పందించకపోగా గత రెండు నెలలు క్రితం ఈ విషయం చాంద్ పాషాకి తెలిపారు. భారత ప్రభుత్వంకు మలేషియా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయగా ఈ నెల నాలుగు తారీఖు నాడు శిక్ష పూర్తి చేసుకుని ఫైన్ మాఫీ చేసి ఎంబసీ వారు టికెట్ను పంపమని కోరారు. నాలుగో తారీఖున ఇండిగో ఫ్లైట్ టికెట్ పంపాము. దీనికి మలేషియా ఎంబసీ వారు నుంచి ఇండిగో ఫ్లైట్ టికెట్ చెల్లదు అని మలేషియా నుండి ఫోన్ ద్వారా వినయ్ కి తెలిపారు వినయ్ ఈ విషయాన్ని చాంద్ పాషాకి సమాచారం అందించాడు మా వద్ద మరి డబ్బులు లేవు అని తెలుపగా విషయం తెలుసుకున్న చాంద్ పాషా ఎన్నారై సెల్ శిక్షణ అధికారి చిట్టిబాబును కలిసి వినయ్ మొర పెట్టుకోగా మలేషియా ఎంబసికి లేఖ రాస్తాను అని హామీ ఇచ్చారు.





### వివరాల్లోకి వెళితే......

జగిత్యాల మండలం అంతర్గాం గ్రామం చెందిన వంశీకృష్ణ, సుద్దాల దినేష్, ఇదే మాదిరిగా మలేషియాకు వెళ్లి జైలు పాలయ్యారు. డిసెంబర్ 8వ తారీకు వరకు అంటే 6 నెలలు శిక్ష పడ్డట్టుగా ఎన్నారై సెల్ టిపిసిసి డా. షేక్ చాంద్ పాషా వివరించారు. ఇండియన్ ఎంబసీ మాజీ అంబాజిడర్ డాక్టర్ వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా ఇట్టి విషయాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే వీళ్ళను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ ఇండియన్ యూనివర్సిటీ వినోద్ కుమార్ స్వయంగా మాట్లాడారు. ఈ వ్యక్తులకు సహాయం చేస్తానని చెప్పి మూడు లక్షలనర వరకు డబ్బులు వసూలు చేసిన సుధీర్ ను అరెస్టు చేయాలని, బాధితులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నారై సెల్ డిక్లరేషన్ త్వరలో ప్రకటిస్తుందని, దీనిపై చర్చ జరుగుతుందని ఎన్ఆర్ఐ సెల్ టిపిసిసి డాక్టర్ షేక్ చాంద్ భాషా (9949321330) పేర్కొన్నారు

## ఇరవై ఏళ్ల సమస్య సంవత్సరంలో పరిష్కరించిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి

### సైదాబాద్ లో ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ



**జమ్మికుంట అక్టోబర్ 06 (ప్రజామంటలు):** జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి లాటరీ ద్వారా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.... 20 సంవత్సరా లు ఎమ్మెల్యేగా ఎనిమిది సంవత్సరాలు మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ సమస్యను పరిష్కరించలేకపో యాడని ఎమ్మెల్సీగా వచ్చిన సంవత్సరంలోనే మీ అందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో సైదాబాద్ ప్రజలందరూ ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్, స్థానిక సర్పంచ్ పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణి

**జమ్మికుంట అక్టోబర్ 06 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి లో శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్, దేశినిరాధా సదానందం, ఎలగందుల స్వరూప, శ్రీహరి, ఆర్ పి లు జేరిపోతుల సృజన, ఎండి అబేధా భాను, వాట్ ఆఫీసర్ మధుసూదన్, డీలర్ వెంకటేశ్వర్లు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులు విద్యా ప్రమాణాల పెంపుకు 'అల్పాహార పథకం'



**జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులు, విద్యా ప్రమాణాల పెంపులను మానవీయ కోణంలో ఆలోచించి అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు ధన్యవాదాలు తెలపాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత అన్నారు. శుక్రవారం పట్టణంలోని ధరూర్ క్యాంపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... విద్యార్థులు రక్తహీనతతో బాధపడకుండా పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ పథకం ద్వారా అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్య, పేద తరగతి కుటుంబాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు-మన బడి కార్యక్రమం కింద పనులు నిర్వహిస్తూ, విద్యార్థులకు మౌళిక సదుపాయాలు అందించడం జరుగుతుందని, పేదలకు అందుబాటులో విద్యా,వైద్యం తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నదని అభివర్ణించారు. ప్రభుత్వం, విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని అన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని పటిష్టంగా అమలు పరచాలని, తెలంగాణ తేజస్సులుగా విద్యార్థులు ఎదగాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు వెచ్చిస్తూ పాటశాలల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేస్తూ, విద్యార్థులకు ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫారాలు అందించడం జరుగుతున్నదని అన్నారు. జిల్లాలో మొదటి దశలో మన ఊరు-మన బడి కార్యక్రమం కింద 274 పాఠశాలల్లో పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఆంగ్ల బోధన అభ్యాసం చేయడం, తొలి మెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థులు బోధన, విద్యాభ్యాసం లను పరిశీలించి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులను ఏర్పాటు చేసి విద్యా బోధన అందించడం జరుగుతున్నదని, అల్పాహారం పథకం ద్వారా విద్యార్థుల్లో చురుకుదనం కలిగి నాణ్యమైన విద్య అభ్యసించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం అమలును పాటశాల మేనేజ్ మెంట్ కమిటీలు, సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన విధానంతో అల్పాహార పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు నుండి ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల మార్పు వలన విద్యార్థుల సంఖ్య పెరగడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో 48 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని ఆయన తెలిపారు. ఉన్నత విద్యా, విదేశీ విద్యా ఫీజు రియంబర్స్ మెంట్ కార్యక్రమాలను విద్యార్థులకు అందించడంతో పాటు వ్యవసాయ కళాశాలను జిల్లాలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారాన్ని జెడ్పి చైర్ పర్సన్, కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ శ్రీలత, మున్సిపల్ కమీషనర్ అనిల్ బాబు, జిల్లా విద్యా శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాటశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి



**చిగురుమామిడి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... మహిళలు ఎంతో ఉత్సాహవంతంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ఆడ బిడ్డలందరు కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది అని అన్నారు. 2017 నుంచి 2022 వరకు 5.81 కోట్ల చీరలను తెలంగాణ ఆడబిడ్డలకు అందించారు అన్నారు.ఈ ఏడాది రూ. 354 కోట్ల వ్యయంతో చేనేత సంఘాల ఆధ్వర్యంలో 1.02 కోట్ల చీరలను ప్రభుత్వం సిద్ధం చేసిందని. దాదాపు 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను ప్రభుత్వం తయారు చేయించిందని ఆమె అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, ఎంపిడివో నర్సయ్య, స్థానిక సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్,వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, సర్పంచ్లు బోయిని శ్రీనివాస్, ముప్పిడి వెంకటనర్సింహా రెడ్డి, సన్నీళ్ల వెంకటేశం అధికారులు మహిళలు పాల్గొన్నారు.

## కెవికె కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అధిక సాంద్రత పద్ధతిలో

### పత్తిసాగుపై క్షేత్ర స్థాయి ప్రదర్శన



**సైదాపూర్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలంలో కేంద్ర ప్రత్తి పరిశోధన సంస్థ (సిఐసిఆర్ సెంట్రల్ ఇన్ స్టూట్ ఫర్ కాటన్ రీసెర్చ్), (కెవికె - కృషి విజ్ఞాన కేంద్రం) జమ్మికుంట వారి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేస్తున్న పత్తి పంటను డా. శంకర్ నారాయణ (ప్రధాన శాస్త్రవేత్త), డా. శంకర్ గణేష్ (సీనియర్ శాస్త్రవేత్త), డా. మనివన్నన్ సీనియర్ శాస్త్రవేత్త) (సిఐసిఆర్) శాస్త్రవేత్తలు (కోయంబత్తూర్), డా. జి వీరన్న, పత్తి పంట ప్రధాన శాస్త్రవేత్త (ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయం) కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట ప్రధాన శాస్త్రవేత్త డా. ఎన్ వెంకటేశ్వర్ రావు సందర్శించారు. ఈ పద్ధతిలో సాగు చేసినప్పుడు వరసల మొక్కల మధ్య దూరం తక్కువగా ఉండటం వల్ల మొక్కల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. మొక్కకు 8-12 కాయలు ఉండి ఎక్కువ మొక్కలు ఉండటం వల్ల అధికంగా దిగుబడి వస్తుందని వివరించారు. రసం పేల్చే పురుగులు గులాబీ రంగు పురుగు నివారణ చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు శ్రీనివాసరెడ్డి, విజయ్ ఏఈఓ నిఖిల్ కుమార్, రాశి కంపెనీ సీడ్స్ జిల్లా ప్రతినిధి వెంకటరెడ్డి, మనోజ్ ఫీల్డ్ అధికారులు రాజేష్, హరీష్ రైతులు పాల్గొన్నారు.

# నిరు పేద కుటుంబాల విద్యార్థులకు సీఎం అల్పాహార పథకం చాలా ప్రయోజనం

### ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

**కోరుట్ల రూరల్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** నిరుపేద కుటుంబాలలో ఉన్న పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి తద్వారా వారు విద్యలో మేటిగా ఆరోగ్య పరంగా బలంగా ఉండి చదువుపై విద్యార్థులు దృష్టి సారించే దిశగా ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రవేశ పెట్టిన సీఎం అల్పాహార పథకాన్ని ఈరోజు కోరుట్ల మండలం మాధాపూరు గ్రామంలో అడిషనల్ కలెక్టర్ దివాకర్ తో కలిసి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రవేశ పెట్టిన ఈ అల్పాహార పథకం వల్ల ఎంతోమంది పేద విద్యార్థులు తమ చదువుల పట్ల శ్రద్ధ చూపుతారని అదే విధంగా మధ్యాహ్న భోజనంలో కూడా పౌష్టిక ఆహారాన్ని అందించడం వల్ల విద్యార్థుల్లో మానసిక, శారీరక దృఢత్వం వస్తుందని తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ.... ఈ పథకం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 27, 147 ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న 23 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని దీని వల్ల విద్యార్థుల్లో మానసిక స్థిరత్వం ఏర్పడుతుందని అన్నారు.ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్ విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సోమ రాజేశ్వర్ జడ్పిటీసీ లావణ్య రాజేష్, గ్రామ సర్పంచ్ దారి శెట్టి రాజేష్, ఎంపీపీ తోట నారాయణ, చీటీ వెంకట్రావు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

### బ్రేక్ ఫాస్ట్ మెనూ:



సోమవారం - ఇడ్లీ సాంబార్ లేదా గోధుమ రవ్వ ఉప్మా, చట్నీ
మంగళవారం - పూరి, ఆలు కుర్మ లేదా టమాటా బాత్ విత్ రవ్వ, చట్నీ
బుధవారం - ఉప్మా, సాంబార్ లేదా కిచిడి, చట్నీ
గురువారం - మిల్లెట్ ఇడ్లీ, సాంబార్ లేదా పొంగల్, సాంబార్
శుక్రవారం - ఉగ్గాని/ పోహా/మిల్లెట్ ఇడ్లీ, చట్నీ లేదా గోధుమ రవ్వ కిచిడీ, చట్నీ
శనివారం - పొంగల్/సాంబార్ లేదా వెజిటబుల్ పొలావ్, రైతా/ఆలు కుర్మా

## అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగుపై క్షేత్రస్థాయి ప్రదర్శన

**భీమదేవరపల్లి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** కేంద్ర ప్రత్తి పరిశోధన సంస్థ ( సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఫర్ కాటన్ రీసెర్చ్), కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వారి, ఆధ్వర్యంలో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేస్తున్న ప్రత్తి పంటను ప్రధాన శాస్త్రవేత్త డా.శంకర్ నారాయణ, సీనియర్ శాస్త్రవేత్తలు డా. శంకర్ గణేష్, డా. మనివన్నన్, పత్తి పంట ప్రధాన శాస్త్రవేత్తలు, డా. జి. వీరన్న, డా. ఎన్. వెంకటేశ్వర్ రావు లు సందర్శించారు. ఈ పద్ధతిలో సాగు చేసినపుడు వరసల, మొక్కల మధ్య దూరం తక్కువగా ఉండటం వల్ల మొక్కల సంఖ్య ఎక్కువగా ఉంటుందని అన్నారు. మొక్కకు 8-12 కాయలు ఉండి ఎక్కువ మొక్కలు ఉండటం వల్ల అధికంగా దిగుబడి వస్తుందని వివరించారు. రసం పేల్చే పురుగులు, గులాబీ రంగు పురుగు నివారణ చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు శ్రీనివాసరెడ్డి, విజయ్, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగరాజు, కమల్ హసన్, రాశి కంపెనీ సీడ్స్ జిల్లా ప్రతినిధి వెంకటరెడ్డి, మనోజ్, ఫీల్డ్ అధికారులు రాజేష్, హరీష్ మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.




## మంత్రి హరీష్ రావు పర్యటన

### బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ భాస్కర్

**కోరుట్ల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు పర్యటన సందర్భంగా కోరుట్ల పట్టణంలో జరిగే కార్యక్రమాలకు సంబంధించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ పర్యవేక్షించారు. ఎంసిహెచ్ ప్రారంభోత్సవము మరియు బహిరంగ సభకు సంబంధించిన ప్రదేశాలలో భద్రత ఏర్పాట్లను పరిశీలించి బందోస్తుకు సంబంధించి పోలీస్ అధికారులకు భద్రతాపరమైన సూచనలు చేసారు. ఎస్పీతో డిఎస్పి రవీంద్ర రెడ్డి, రవీంద్ర కుమార్, సురేష్, సి.ఐ. ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లు ఉన్నారు.



# 'అంబేడ్కర్ కొందరి వాడు కాదు, అందరివాడు'

**ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు అందాలని ఆశించిన వ్యక్తి అంబేడ్కర్**

**దళితుల పట్ల కేసిఆర్ తీసుకున్న నిర్ణయం ఒక విప్లవాత్మకం**

**మంత్రి కొప్పుల ఈశ్వర్**



**గొల్లపల్లి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.....అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారు అంబేడ్కర్ అందించిన రాజ్యాంగాన్ని ఇప్పటికీ చాలా మంది అర్దం చేసుకోవడం లేదు. అంబేడ్కర్ అంటే దళితులకు మాత్రమే రిజర్వేషన్లు తెచ్చాడని నమ్మేవారే ఎక్కువ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగందేశ ప్రజలందరికోసం రాజ్యాంగాన్ని రచించారు దేశంలోని బిసి మహిళ కార్మిక విద్యార్థుల అన్ని వర్గాల వారి హక్కుల కోసం రాజ్యాంగం రచించబడింది. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమల్లోకి వస్తె మరింత అభివృద్ధి సాధ్య మౌతుంది, రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచిన అభివృద్ధి సాధించలేదు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు అందాలని ఆశించిన వ్యక్తి అంబేడ్కర్, అంబేడ్కర్ ఆశయాలు పాటించడం లో సమగ్రమైన అవగాహన ఉండాలి. దళితుల పట్ల కేసిఆర్ తీసుకున్న నిర్ణయం ఒక విప్లవాత్మకం 2 లక్షల 40 వేల కుటుంబాలకు ఈ ఏడాది దళిత బందు రానుంది, దళితుల కోసం ఆలోచించిన ఏకైక నాయకుడు కేసీఆర్. దళిత బంధు పథకం దేశం అంతటా అమలు కావాలి. బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళిత బందు ఎందుకు అమలు చేయరు? బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీల కోసం చేసింది ఏంటో చెప్పాలి. 10 ఏళ్ల దమ్మన్నపేట ప్రజల ఆకాంక్ష నెరవేరింది. అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకరయ్య, జెడ్పీటీసీ జలంధర్, సర్పంచ్ మిల్కుర్ అనసూయ చంద్రయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్లు, బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.





## పరీక్షల తీరును పర్యవేక్షించిన మండల విద్యాధికారి

**హుజూరాబాద్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** హుజూరాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో ఎస్ఏ-1 పరీక్షలు జరుగుతున్నందున పరీక్షలు జరుగుతున్న తీరుని మండల విద్యాధికారి వెంకట నరసింహారెడ్డి శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పట్టణంలోని విజ్ఞాన్ నెక్ట్స జెన్ స్కూల్ ను సందర్శించిన సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, మండల విద్యాధికారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధి కారి వెంకట నరసింహారెడ్డి ఈమధ్య జరిగిన జిహెచ్ఎం బదిలీలో భాగంగా కనుకులగిద్దె పాఠశా లకు ప్రధానోపాధ్యాయులుగా రావడాన్ని పురస్కరించుకొని, కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్ పుష్పగుచ్ఛ%శీ% అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం మండల విద్యాధికారి పరీక్షల తీరును పర్యవేక్షించి విద్యార్థులకు తగిన సూచనలు అందించారు. అలాగే పరీక్షల తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారితో సిఆర్పి రంగు దామోదరచారి పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడల పోటీల్లో మహాత్మ జ్యోతిబా పూలే విద్యార్థుల విజయం



**ధర్మపురి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** మహాత్మ జ్యోతిబా పూలే సొసైటీ ఆధ్వర్యంలో వెల్గటూరు మండలం స్తంభంపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడలలో అండర్-19 విభాగంలో కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. దీనిలో భాగంగా వాలీబాల్ క్రీడలో, మొదటి స్థానాన్ని ఖోఖో క్రీడలో ద్వితీయ స్థానాన్ని మరియు అథ్లెటిక్స్ లో మొత్తం 24 పథకాలను 13 బంగారు పథకాలు,6 వెండి పతకాలు మరియు 5 కాంస్య పథకాలు కైవసం చేసుకున్నారు. వీరిలో ఏ. హరీష్ అనే విద్యార్థి ఏకంగా 7 పథకాలను, పి. శ్రీశాంత్ మూడు పథకాలను సాధించారు. ఏం.రాజశేఖర్ అనే విద్యార్థి 7 పథకాలతో పాటు వ్యక్తిగత ఛాంపియన్షిప్ ను సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ఏ. రాధా కిషన్ గారు తెలిపారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో విజయం సాధించి రావడం తమకు చాలా సంతోషాన్ని కలిగించిందని సాధన చేస్తే సాధ్యం కానిది ఏదీ లేదని విద్యార్థులందరూ చదువుతోపాటు క్రీడల్లో రాణించి దేశ కీర్తి ప్రతిష్టను పెంచాలని తెలిపారు దీనికి కృషిచేసిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అంజయ్యను ప్రత్యేకంగా అభినందించారు దీనితోపాటు తమ కళాశాలకు అండర్ 19 విభాగంలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ రావడం జరిగిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ. రాధాకృష్ణన్, స్తంభం పెల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జే. రాజేశం, ఫిజికల్ డైరెక్టర్ అంజయ్య, వైస్ ప్రిన్సిపాల్ జి. శ్రీకాంత్, డిప్యూటీ వార్డెన్ ఐ. రవి మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## విశ్వనాథ కాలనీలో బతుకమ్మ చీరల పంపిణీ



**భీమదేవరపల్లి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** మండలంలోని విశ్వనాథ కాలనీ గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వల్లెపు అనిత రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా సారె అందించాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరల పంపిణీ చేస్తున్నారని అన్నారు. మహిళలు బతుకమ్మ చీరలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసిఆర్ దేనన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## జగిత్యాల అసెంబ్లీ బరిలో జనసేన పోటీకి సిద్ధం

**జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ జనార్దన్**

**జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల అసెంబ్లీ స్థానంలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్దన్ అన్నారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా 32 అసెంబ్లీ స్థానాల్లో జనసేన అభ్యర్థులు పోటీచేస్తున్నట్లు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించడం తెలిసిందేనన్నారు. ఈ 32 స్థానాల్లో జగిత్యాల ఉందని అన్నారు. ప్రజారాజ్యం పార్టీ రూపంలో జగిత్యాల లో స్థిరమైన ఓటుబ్యాంక్ ఉందని అందుకే ఇక్కడ పోటీ చేస్తామని తమ సత్తా చూపుతామని జనార్దన్ పేర్కొన్నారు. వారాహి లో పవన్ కళ్యాణ్ జగిత్యాల నియోజకవర్గంలో పర్యటిస్తాడని చెప్పారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై పోరాటాలు చేస్తూ నిత్యం ప్రజల్లో ఉన్నామని ఈ సారి ఎన్నికల్లో జగిత్యాల ఓటర్లు జనసేన అభ్యర్థిని ఆశీర్వదించి గెలిపిస్తారనే ఆశాభావాన్ని బెక్కం జనార్దన్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగితాల పట్టణ అధ్యక్షులు చింత సుధీర్, జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు బొల్లి రాము, లక్ష్మణ్, తాటిపల్లి అజయ్, మండల అధ్యక్షులు కాసవేణి మల్లికార్జున్, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని బాబుగౌడ్, శివకుమార్, సారంగాపూర్ మండల అధ్యక్షులు తోకల శ్రీధర్, పర్వేజ్, కిరణ్ సింగ్, గట్ల శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.




## సమాజంలో గురువులది అత్యున్నత స్థానం

**లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వరరావు**

**నేత్రపర్వంగా ఉపాధ్యాయుల సత్కారోత్సవం**



**వరంగల్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** సమాజంలో గురువులది అత్యున్నతమైన స్థానమని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్, జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం అక్టోబర్ 5 సందర్భంగా గురువారం రాత్రి బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో లయన్స్ క్లబ్ అఫ్ థౌజండ్ పిల్లర్స్ ఆతిధ్యంతో డిసి ఫర్ టీచర్స్ హనరింగ్ లయన్ చిర్ర ఉపేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ా ా%. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మారుమూల ప్రాంతాలలో సేవలందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ శాఖలు గుర్తించిన వందమంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువ, మేమొంటో, సర్టిఫికేట్ తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం చైర్ పర్సన్ గా లయన్ నరహరి సుధాకర్ రెడ్డి వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వి డి జి వన్ లయన్ వెంకటరెడ్డి, వి డి జి టు డాక్టర్ కె చంద్రశేఖర్ ఆర్య, ఫాస్ట్ గవర్నర్స్ పోకల చందర్, రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, లక్ష్మి నరసింహ రావు, శ్రీనివాస రావు , జాన్ బన్నీ లతో పాటు థౌజండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ నాయకులు బి.నవీన్ కుమార్, కే.రాజకుమార్, పరికిపండ్ల వేణు, టి. నరేందర్, జె. అంజిరెడ్డి, జె. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ ఆఫ్ సర్మనిగా వేణుమాధవ్ వ్యవహరించారు. టయ్యాల శ్రీధరాచార్యులు, ఆర్తి పరాంకుశం, సాంబమూర్తి , ప్రొఫెసర్ గడ్డం వెంకన్న, వెంకటరం రెడ్డి, గట్టు రాధిక, గడ్డం మాధవి సత్కారం అందుకున్నవారిలో ఉన్నారు. సి ఎహ్ రమణారెడ్డి, వనం గోపాల్ రావు, కటంగూరు రాంగోపాల్ రెడ్డి, చంద్రగిరి ప్రసాద్ తదితర క్యాబ్ నెట్ నాయకులు, ఆర్.సి లు పాల్గొన్నారు.

## సాధారణ కాన్పు నిర్వహించిన 108 సిబ్బంది



**వేలేరు అక్టోబర్ 06 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మద్దెలగూడెం గ్రామంలో బీహార్ నుండి ఉపాధి నిమిత్తం వలస కూలీలుగా వచ్చిన మహిళకు పురిటి నొప్పులు రావడంతో 108 సిబ్బంది సాధారణ కాన్పు నిర్వహించారు. తోటి కూలీలు 108 కు ఫోన్ చేయడంతో అక్కడికి చేరుకున్న వేలేరు 108 సిబ్బంది అంబులెన్స్ లో సాధారణ పరీక్షలు నిర్వహించారు. పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ దినేష్, ఈఆర్ సిపి డా. నవనీత్ సలహాల మేరకు పేగు మెడ చుట్టూ ఉన్నప్పటికి చాకచక్యంతో పైలట్ దయాకర్ సహాయంతో సాధారణ కాన్పు నిర్వహించి, ప్రథమ చికిత్స అందిస్తూ హనుమకొండ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలి

**సిపిఐ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష**



**చిగురుమామిడి అక్టోబర్ 06 ( ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న గృహలక్ష్మి బీసీ బందు మైనార్టీ బందు తోపాటు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అన్నీ కూడా గ్రామాల్లో నిరుపేదలైన అర్హులందరికీ వర్తింపజేయాలని సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉదయం నుండి సాయంత్రం వరకు మండలంలోని 17 గ్రామాల పార్టీ కార్యకర్తలు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న నిరుపేదలతో కలిసి ఒక్కరోజు నిరాహార దీక్షల చేపట్టారు అనంతరం సిపిఐ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి అందె స్వామి మండల పార్టీ కార్యదర్శి నాగిల్లి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇటీవల ప్రవేశపెడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో అర్హులైన నిరుపేదలకు అందలేదని నిజమైన లబ్ధిదారులను గ్రామసభ ద్వారా ఎంపిక చేసి అర్హులందరికీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బోయిన అశోక్, చాడ శ్రీధర్ రెడ్డి, అందె చిన్నస్వామి, గూడెం లక్ష్మి సర్పంచ్ గోలి బాపిరెడ్డి, వివిధ గ్రామాల పార్టీ కార్యదర్శులు, లబ్ధిదారులు, మహిళలు, యువకులు, వృద్ధులు, నాయకులు తదితరులు నిరాహార దీక్షల పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో వంద పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవానికి శుక్రవారం విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుకు జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు తో కలిసి స్వాగతం పలికి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పీవీజిల్లా సాధన కై భారీ ర్యాలీ




**హుజురాబాద్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** హుజురాబాద్ కేంద్రంగా పివి జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో పివి జిల్లా సాధన సమితి జేఏసీ ఆధ్వర్యంలో వాకర్స్ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుండి హనుమాన్ దేవాలయం సూపర్ బజార్ రోడ్ వరంగల్ రోడ్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు జిల్లా ఏర్పాటు చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు మాట్లాడుతూ.... ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం హుజురాబాద్ కేంద్రంగా 13 మండలాలతో పీవీ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమం స్ఫూర్తిగా జిల్లా సాధన కోసం ప్రజా సంఘాలు జేఏసీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయాలకతీతంగా నడుస్తున్న ఉద్యమం కు అందరూ మద్దతు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఈశ్వర్ రెడ్డి, ముక్కెర రాజు, వేల్పుల రత్నం, చందుపట్ల జనార్ధన్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పాక సతీష్, న్యాయవాది కొత్తూరు రమేష్, వెంకటప్రసాద్, మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకట్రాజం, భీమోజు సదానందం, తాళ్లపల్లి రమేష్ గౌడ్, జమదగ్ని, కొలిపాక సారయ్య, ప్రతాప రమేష్, గోవర్ధన్, డాక్టర్ ఐలయ్య , శ్రీనివాస్ రెడ్డి, డిష్ రమేష్, బుర్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పివి జిల్లా ఏర్పాటు కోసం నేడే అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం..

**జయప్రదం చేయండని జేఏసీ పిలుపు**



**హుజురాబాద్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** హుజురాబాద్ కేంద్రంగా పివి జిల్లా ఏర్పాటు కోసం నేడు శనివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాలు సాధన సమితి జేఏసీ ఆధ్వర్యంలో మానవహారం ఏర్పాటు చేసినట్లు పివి జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్రావు తెలిపారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2016 నుండి హుజురాబాద్ జిల్లా ఏర్పాటు చేయాలని అన్ని వర్గాలు పోరాటం చేశాయని అన్నారు. జిల్లా ఏర్పాటు కోసం రాజకీయాల కతీతంగా ప్రజా సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, కుల సంఘాలు, వర్తక సంఘాల ఆధ్వర్యంలో మానవహారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. స్వచ్ఛందంగా మానవహారం విజయవంతం చేయడానికి మేధావులు, ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులు భారీ ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు వేల్పుల రత్నం, ఎండి ముజాహిద్ హుస్సేన్, వెంకటప్రసాద్ హనుమంతు గౌడ్, జనార్ధన్ రావ్, రాజేశ్వర్, వెంకన్న, రవీందర్, ఈశ్వర్ రెడ్డి, సొల్లు సారయ్య, కాసు ఐలయ్య, పోరెడ్డి కిషన్ రెడ్డి, గోపాల్ రావు, డాక్టర్ శేఖర్, రాజన్న, స్వామి రెడ్డి, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరలను పోతారం.జె గ్రామంలో అక్కన్నపేట ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్ పంపిణీ చేశారు. పాల్గొన్న గ్రామ సర్పంచ్ కరివేద ప్రమీల, అక్కన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కరివేద నరేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు, మహిళలు

## బతుకమ్మ చీరలు పంపిణీ

**సర్పంచ్ కొండ గణేష్**



**సైదాపూర్ అక్టోబర్ 06 ( ప్రజామంటలు):** వెన్కేపల్లి గ్రామ పంచాయతీ అవరణలో బతుకమ్మ పండుగ చీరలు పంపిణి చేసిన మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, వెన్కేపల్లి గ్రామ సర్పంచ్ కొండ గణేష్ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈ విధంగా మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆడబిడ్డలకు అక్కాచెల్లెళ్లకు అందరికీ ఎంతో సాంప్రదాయ మైనటువంటి పండుగ బతుకమ్మ ఈ పండుగ పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణం, కాలం ప్రకృతితో ఎంతో అన్యోన్యమైనటువంటి అనుబంధం ఈ పండుగ. మన తెలంగాణ ప్రత్యేకమైనటువంటి విలువలను తెలియజేసినటువంటి పండుగ. ఈ సంవత్సరం అందరు సుఖ సంతోషాలతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్త మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి జక్కి తిరుమల, వార్డ్ సభ్యులు దుంపేటి. అంజనేయులు, డీలర్ మ్యాకల రాజు, వివోలు కనుకలక్ష్మి, రజిత, రేణుశ్రీ, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ప్రతీ గడపకు 6 గ్యారెంటీలు చేరవేస్తాం

**కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ మర్రి ఆదిత్య రెడ్డి**

**సికింద్రాబాద్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన 6 గ్యారెంటీలను సనత్ నగర్ నియోజకవర్గంలోని ప్రతీ గడపకు చేరవేస్తామని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ మర్రి ఆదిత్య రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గం పరిధిలోని సనత్ నగర్, బన్సీలాల్పేట్, బేగంపేట్, అమీర్ పేట్, రాంగోపాల్ పేట్ డివిజన్లలో గడప గడపకు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఐదు డివిజన్లలోని ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నేరవేరుతాయని అన్నారు. ఈ సందర్భంగా పలువురు యువకులు, స్థానిక ప్రజలు 'ఐ సపోర్ట్ మర్రి ఆదిత్యరెడ్డి' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ లకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మరో మానవీయ పథకానికి శ్రీకారం చుట్టింది తెలంగాణ ప్రభుత్వం

### చందోలిలో అల్పాహారం ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

### విద్యార్థులకు అవడ్డిస్తున్న మంత్రి కొప్పుల, ఎంపి వెంకటేశ్ నేత

### అల్పాహారం చేస్తున్న విద్యార్థులు

### అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి, ఎంపి





**గొల్లపెల్లి అక్టోబరు 06 (ప్రజామంటలు):** ప్రభుత్వ పాఠశాల ల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించి చదువుపై దృష్టి సారించేల సీఎం కేసీఆర్ అల్పాహార పథకాన్ని ప్రారంభించి మరో మానవీయ పథకానికి శ్రీకారం చుట్టారని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని చందోలి ప్రభుత్వ పాఠశాలలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ,పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వెంకటేష్ నేతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రి ,ఎంపీల కు ఘన స్వాగతం పలికారు .సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 27,147 ప్రభుత్వ పాఠశాలల్లో 23 లక్షల మందికి పైగా విద్యార్థులకు అల్పాహార పథకం ప్రయోజనం కలగనుందన్నారు

**అంబేద్కర్ అందరివాడు :** అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు అని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఎంపీ వెంకటేష్ నేతతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అన్ని వర్గాల అభ్యున్నతి కొరకు భారత రాజ్యాంగం రచించారన్నరు. దళితుల పట్ల సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం విప్లవాత్మకమైనదని, 2.40 లక్షల మంది కుటుంబాలకు ఈ ఏడాది దళిత బంధు ద్వారా ఉపాధి లభించిందన్నారు. జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు అమలులోకి వస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దళిత బంధు పథకం దేశమంతటా అమలు కావాలన్నారు.

అనంతరం రాపెల్లి నుంచి గోవిందుపల్లి వరకు రోడ్డు నిర్మాణంతోపాటు రూ.17 కోట్లతో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ నక్కశంకరయ్య, జెడ్పిటిసి జలంధర్, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, పిఏసిఎస్ చైర్మన్ రాజసుమన్ రావు, వెంకట మాధవ రావు, ఏఎంసి చైర్మన్ కంపెల్లి హన్మండ్లు,ఆయా గ్రామాల సర్పంచులు మిల్కూరి అనసూయ, మానాల తిరుపతి, ఎంపీటీసీ మాదాసు నందు, రవి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్, అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి , నాయకులు, మస్కు లింగారెడ్డి, బోయపోతు గంగాధర్ పాల్గొన్నారు.

## ఐదో రోజుకు చేరిన భాగవత సప్తాహ పారాయణం



జగిత్యాల మండలం లోని తాటి పెల్లి సురభి గోశాలలో ప్రారంభమైన భాగవత సప్తాహ పారాయణం ఐదో రోజుకు చేరింది. భక్తులు, మాతలు, ఎంతో ఉత్సాహంగా, పారాయణంలో పాల్గొంటున్నారు. నిర్వాహకులు అశోక్ బాబు, రమాదేవి దంపతులు భక్తులకు అన్ని సౌకర్యాలు సమకూర్చడం జరిగింది. శుక్రవారం కార్యక్రమంలో వూటూరి ఓంకార్, నవత, సామాజిక కార్యకర్త, తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## నిన్న కాంగ్రెస్ చేరి, నేడు బిఆర్ఎస్‌లో చేరిన ఉప సర్పంచ్

### కాంగ్రెస్ వాళ్ళు మాయ మాటలు చెప్పారన్న బొల్లోనిపల్లి ఉప సర్పంచ్



**భీమదేవరపల్లి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** మండలంలోని బొల్లోనిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కొందరు గ్రామ నాయకులు ఉప సర్పంచ్ బొల్లి కనుకయ్యకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ కండువా కప్పించారు. తనకు మాయ మాటలు చెప్పి పార్టీలో చేరాలని ఒత్తిడి తెచ్చారని, తన తప్పును తెలుసుకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా బొల్లోనిపల్లి సర్పంచ్ రాజు మరియు మండల అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు జక్కుల రమేష్, గోనెల సంపత్ మాజీ సర్పంచ్, నూనగొప్పుల ఎర్రయ్య, సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు.

## 13వ రోజుకు చేరిన గాంధీ ఔట్ సోర్సింగ్ నర్సుల సమ్మె

### నర్సుల సమస్యలను పరిష్కారించాలి

### కాంగ్రెస్ నేత మానవాత రాయ్ డిమాండ్



**సికింద్రాబాద్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** న్యాయమైన కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నర్సుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని కాంగ్రెస్ కు చెందిన ఓయూ విద్యార్థి జేఏసీ నాయకుడు మానవతా రాయ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమను రెగ్యులర్ చేయాలని, తగ్గించిన జీతాలను పెంచాలని డిమాండ్ చేస్తున్న గాంధీ ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ నర్సులకు సంఘీభావంగా ఆయన శుక్రవారం వారిని పరామర్శించారు. కేసీఆర్ పిచ్చితుగ్లక్ లాగా వ్యవహరిస్తున్నారని, ఏ ప్రభుత్వమైన ఉద్యోగులు, సిబ్బంది జీతాలు పెంచుతుందే తప్ప తగ్గించదని అన్నారు. కరోనా పాండమిక్ లో వేలాది మంది కరోనా పేషంట్లను తమ ప్రాణాలను పణంగా పెట్టి కాపాడిన నర్సుల పట్ల ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించడం తగదన్నారు. వెంటనే వారికి న్యాయం చేయాలని కోరారు.

## కేటీఆర్ ప్రోగ్రామ్

### అధికార పార్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షుల ముందస్తు అరెస్టు



**ఎల్కతుర్తి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన సర్పంచుల ఫోరం అధ్యక్షులను ముందస్తు అరెస్టు చేసిన ఎల్కతుర్తి పోలీస్ కారణాలు ఇప్పటివరకు తెలియ రాలేదు ఎందుకు అనగా అధికార పార్టీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అయినందున ఎందుకు కారణం చేత అరెస్టు చేశారో ఏ ఒక్క అధికారి కూడా ఇప్పటివరకు తెలియపరచలేదు కావున మండలంలోని సర్పంచ్లందరూ ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు అయినా కూడా అధికార పార్టీ నాయకులు ఏం చేస్తున్నారు ఒక అధికార పార్టీ నాయకుడిని అరెస్టు చేయడం ఎంతవరకు సందేశం అని ప్రతిపక్ష పార్టీలు అడుగుతున్నాయి అయినా కూడా ఏ ఒక్కరి దగ్గర సమాధానం లేదు దీని మీద అధికారుల స్పందన ఏమిటని మండలంలోని నాయకులందరూ అడుగుతున్నారు. ఏ ఒక్క నాయకుడు దగ్గర సమాధానం లేదు. ఇందువలన అధికార పార్టీ ఏమి చేయలేదా అనే సంక్షేమంలో మండల నాయకులు అందరూ ఎదురుచూస్తున్నారు.



బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి జనగామ జిల్లా కుందారం గ్రామంలోని పాలమాకుల సోమయ్య కుమారుడు నాగరాజు ఇటీవల మరణించగా విషయం తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయలు అందజేశారు. కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, మనోధైర్యం కల్పించి భరోసా ఇచ్చారు.

## ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



**హుజురాబాద్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** పట్టణంలోని జెడ్పీ బాలుర పాఠశాలలో శుక్రవారం రోజున ఎం ఈ ఓ వెంకట నరసింహారెడ్డి తో విప్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి మంచి మనసుతో పాఠశాల చదువుతున్న పిల్లలకి అల్పాహార పథకం ఎంతో ఉపయోగపడుతుందని పిల్లల హాజరు శాతం కూడా మెరుగుపడుతుందని అన్నారు.

### పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు అండ సీఎం కేసీఆర్....

ఆడపిల్లల పెళ్లి ఎలా చేయాలో అని మొదలు పడుతున్న పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా సీఎం కేసీఆర్ ఉన్నారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అనంతరం హుజూరాబాద్ పట్టణంలో నీ వివిధ వార్డుల్లో 87 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఆయన ఇంటింటికి వెళ్లి ఆడపిల్లల తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం కూడా నిరుపేదల బాగోగుల పట్ల టిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా వ్యవహరించలేదని అన్నారు. ఎంతో మంది తమ ఆడపిల్లల పెళ్లిళ్లు చేయడం కోసం ఆస్తులు తాకట్టు పెట్టి పెళ్లిళ్లు చేసిన సంఘటనలు గతంలో జరిగాయని అన్నారు. కానీ సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా లక్ష 16 వేల రూపాయలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మనకండగా ఉన్న సీఎం కేసీఆర్ ను తిరిగి మూడవసారి ముఖ్యమంత్రిగా మనం గెలిపించుకొని మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు జరిగేలా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కుమార స్వామి, ముత్యం రాజు, తిరుమల్ రెడ్డి, సుశీల, లావణ్య, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్కతుర్తి మండలం ఆరేపల్లి గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీ చేసిన సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, ఉప సర్పంచ్ రామ సమ్మయ్య, వార్డు సభ్యులు సీఏ వాణి

## జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి ఉత్కంఠకు తెర

### పల్లా రాజేశ్వర్ రెడ్డి కి లైన్ క్లియర్

### ముత్తిరెడ్డికి టిఎస్ ఆర్టీసి చైర్మన్ గా ఉత్తర్వులు



**జనగామ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** జనగామ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా 115 సీట్లకు అభ్యర్థులను ప్రకటించి జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటన మాత్రం పెండింగ్‌లో పెట్టారు. ఈ మద్యకాలంలో పల్లా పై ముత్తిరెడ్డి బహిరంగంగా ఎన్నో ఆరోపణలు చేస్తూ సమైక్యవాది అంటూ ప్రచారం చేశారు. పల్లా మాత్రం తాను ఒక పథకం ప్రకారం క్యాడర్ సమయాత్తం చేస్తు వస్తున్నారు. ఇటీవల జనగామలో దేశపతి శ్రీనివాస్ తో కలిసి సోషల్ మీడియా మీటింగ్ పెట్టారు. ఇలా నువ్వా, నేనా అంటూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇరువురు గట్టి ప్రయత్నం చేశారు. ఎట్టకేలకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కి టిఎస్ ఆర్టిసి చైర్మన్ గా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంలో గత కొన్ని రోజులుగా టికెట్ ఉన్న ఉత్కంఠకు తెరపడింది. ముత్తిరెడ్డి చైర్మన్ ప్రకటన రావడంతో జనగామ పల్లా వర్గీయులు బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఏది ఏమైనప్పటికీ పల్లాకు టికెట్ కు లైన్ క్లియర్ అయిందని పలువురు భావిస్తున్నారు. ఒక పెండింగ్ స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన త్వరలోనే ప్రకటిస్తారని భావిస్తున్నారు.

## నేడు మౌలాలీ లో ఉచిత వైద్య శిబిరం




**సికింద్రాబాద్, అక్టోబర్ 06 ( ప్రజా మంటలు):** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) కింద కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సహకారంతో నేడు శనివారం మౌలాలి లోని హెచ్.బి. కాలనీ, కైలాసగిరి మల్లికార్జున స్వామి ఆలయ కళ్యాణమండపంలో జనహిత సేవా ట్రస్ట్ ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించనున్నారు. పేషెంట్లకు మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి వైద్య నిపుణులు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను ఇవ్వనున్నారు. ఈ అవకాశాన్ని మౌలాలి, హెచ్.బీ కాలనీ లకు చెందిన ప్రజలు వినియోగించుకోవాలని జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## మార్కెట్‌లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయముకు రూ. 10 లక్షలు



**జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** పట్టణము లోని టవర్ సర్కిల్ సమీపంలో కూరగాయల మార్కెట్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనుల కోసం జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే నిధుల నుండి రూపాయలు 10 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంలో శుక్రవారం జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బొడ్ల రాజు 45 వ వార్డ్ కౌన్సిలర్, ఆలయ కమిటీ సభ్యులు, ఫౌండర్లు ఆలయ ఈఓ పి. వేణుగోపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

### వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో అగ్నిమాపక శాశ్వత కేంద్రం

### హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్





**హుస్నాబాద్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** శుక్రవారం హుస్నాబాద్ మున్సిపాలిటీ 7వ వార్డు బిఎల్ఆర్ నగర్ పార్క్ ను ప్రారంభించిన అనంతరం ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన మరియు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శాశ్వత అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....అన్ని హంగులతో హుస్నాబాద్ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నాం అని తెలిపారు. తొందరగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో మన హుస్నాబాద్ పట్టణానికి జాతీయస్థాయిలో అవార్డు వచ్చిందని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో ఇండోర్ స్టేడియం,డిగ్రీ కాలేజీ, ఉమెన్స్ హాస్టల్, టిటిసి భవనం, దయాలసిస్ సెంటర్,ఓపెన్ జిమ్, ఎల్లమ్మ చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ, బస్తీ దవఖాన, సోషల్ వెల్ఫేర్ గురుకులం,ఎస్టీ గురుకులం, మున్సిపాల్ షాపింగ్ కాంప్లెక్స్, మున్సిపల్ కార్యాలయం, పాలిటెక్నిక్ కాలేజీ, సిసి రోడ్లు %ం% డ్రైనేజీలు,డంపింగ్ యార్డ్, డబుల్ బెడ్ రూం మరియు బీటీ రోడ్డులు, పిఆర్ రోడ్లు, నర్సరీ ,ఇంటిగ్రేటెడ్ మార్కెట్,మిషన్ భగీరథ నీళ్లు,ఏసీపీ ఆఫీస్, ఆర్డీఓ ఆఫీస్, డిఈ ఆఫీస్, ఏడి ఎలక్ట్రికల్ ఆఫీస్, ఫైర్ స్టేషన్, సబ్ డివిజన్ ఆఫీస్ ఆర్ అండ్ బి సబ్ డివిజన్ ఆఫీస్, నేషనల్ హైవే సబ్ డివిజన్ ఆఫీస్, ఆఫీసులను నెలకొల్పుకున్నామని అన్నారు. తెలంగాణలోని పట్టణాలు సరికొత్త రూపు సంతరించుకుని నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.అనంతరం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యాలయంలో హుస్నాబాద్ బ్రాంచ్ ఎల్.ఐ.సి. ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్ బండ్ సందర్శన

### బోటింగ్ ప్రారంభించిన కలెక్టర్ యాస్మిన్ భాషా

**కోరుట్ల అక్టోబర్ 06 (ప్రజామంటలు ):** ప్రజలకు ఆహ్లాదం కల్పిస్తూ, చెరువులో బోటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. కోరుట్ల పట్టణంలోని మదుల చెరువు మినీ ట్యాంక్ బండ్ లో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యే కే. విద్యాసాగర్ రావు లతో కలిసి బోటింగ్ ను ప్రారంభించారు. ఈ చెరువులో కుటుంబ సభ్యులతో కలిసి బోటింగ్ చేయవచ్చని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిదులు బోటింగ్ లో విహరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, మునిసిపల్ చైర్ పర్సన్ లావణ్య, పర్యాటక శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు ఆహ్లాదం కల్పిస్తూ, చెరువులో బోటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని జెడ్పి చైర్ పర్సన్ దావా వసంత అన్నారు. కోరుట్ల పట్టణంలోని మదుల చెరువు మినీ ట్యాంక్ బండ్ లో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత , ఎమ్మెల్యే కే.విద్యాసాగర్ రావు జిల్లా కలెక్టర్ లతో కలిసి బోటింగ్ ను ప్రారంభించారు. ఈ చెరువులో కుటుంబ సభ్యులతో కలిసి బోటింగ్ చేయవచ్చని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పి చైర్ పర్సన్ అన్నారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిదులు బోటింగ్ లో విహరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, మునిసిపల్ చైర్ పర్సన్ లావణ్య, పర్యాటక శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్లకు మద్దతు తెలిపినందున కేటీఆర్ వస్తున్నాడని ముందస్తు అరెస్ట్

## కాంగ్రెస్ నాయకుల ఆవేదన



**ఎల్కతుర్తి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో గల ఎంపీడీవో ఆఫీస్ ముందు గత 12 రోజులుగా ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల కోసం నిరసన కార్యక్రమం చేపడుతున్నందున కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ మరియు ఓబిసి మండల అధ్యక్షుడు గొలిశాల నరేష్ గౌడ్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ మాట్లాడుతూ. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లు ఆశా వర్కర్లకు ఇస్తున్న పారి పారితోషికాలను 18,000 పెంచి ఫిక్స్‌డ్ వేతనం పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రమాద బీమా ఐదు లక్షలు ఇవ్వాలని ఆశా వర్కర్లకు రిక్రూమెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలని పారిశోధకం లేని అదనపు పనులు ఆశా వర్కర్లతో చేయించకూడదని ఇలా దాదాపు వల్ల 18.న్యాయమైన డిమాండ్లను. వెంటనే పరిష్కరించాలని లేదంటే రాబోయే రోజులలో అధికార పార్టీనికి తగిన గుణపాఠం చెప్తారని కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్లకు పూర్తి అండగా ఉంటూ రాబోయే 2 నెలలలో అధికారంలోకి వచ్చినంక తమ న్యాయమైన. డిమాండ్లను నెరవేరుతుందని .ఈ సందర్భంగా తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్ పాల్గొన్నారు.

# ఒబుల్ కేశ్వాపురంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**జనగామ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు జనగామ మండలం ఓబుల్ కేశాపురం గ్రామంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ కార్డు గడప గడపకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి జనగామ జిల్లా మహిళ అధ్యక్షులు బడికే ఇందిరా కృష్ణస్వామి పాల్గొన్నారు. విశిష్ట అతిథి జనగామ టౌన్ ప్రెసిడెంట్ ధర్మపురి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలయ్యే సోనియమ్మ ప్రకటించిన 6 గ్యారెంటీలను వివరించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు,యువ వికాసం, చేయూత, పథకాలపై విస్తృత స్థాయిలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమలో జనగామ జిల్లా నాయకులు బడికి కృష్ణస్వామి, గ్రామ ఉప సర్పంచ్ సౌడబోయిన శ్రీలత ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకింది మల్లేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ మాజీద్, మహిళ నాయకురాలు కామిని జయ శ్రీనివాస్, వట్నాల రామకృష్ణ, సలేంద్రి శ్రీనివాస్, ఎండి సర్వర్, ఒబిసి డిపార్ట్మెంట్ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, గుజ్జుల మధు, మాజీ సర్పంచ్ ముక్క పాండు, దూసరి ఉప్పలయ్య, తుర్కపల్లి రమేష్, జేరిపోతుల ఉప్పలయ్య, నిమ్మల కొమురెల్లి, రెడ్డబోయిన రమేష్, కాశిరెడ్డి మల్లారెడ్డి, నక్క మల్లేష్, అంజిరెడ్డి, భూపాల్ రెడ్డి, సిరికొండ చంద్రశేఖర్, కరాకుల నాగరాజు, నరేష్ గౌడ్, యాసారపు పరుశరాములు, సౌడ మహేష్, రఘు, ఠాగూర్, గోవింద్ రెడ్డి, బండ విజయ్, చింతకింది నరేష్, బ్రహ్మ మేకల గిరి నమిలి గాయత్రి, వార్డ్ మెంబర్ ముత్యాల గౌరమ్మ ,వార్డ్ మెంబర్ దూసరి రేణుక, ముక్క శ్రావణ్, కొప్పుల మధు, మిట్టపల్లి శ్రీను, నిమ్మల బాలయ్య, గవ్వల మల్లయ్య, తిరుపతి మాకు మోహన్ రెడ్డి, ఎండి యాకూబ్, బండ దాసు, బడిక యాదయ్య, బడికే సత్తయ్య పాల్గొన్నారు.

# రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

## బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడిపల్లి గోపాల్ రెడ్డి



**కోరుట్ల /కథలాపూర్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సిరికొండలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ 2018 ఎలక్షన్లలో రైతులకు ఒకేసారి లక్ష రూపాయల రుణాన్ని మాఫీ చేస్తానన్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయకపోగా వడ్డీల భారంతో రైతులు ఇబ్బంది పడతా ఉన్నారు వెంటనే అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేసి వారికి కొత్త రుణాన్ని మంజూరు చేయాలని కొత్త రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకులు నిర్లక్ష్యంతో పాటు ప్రభుత్వం కొంతమంది రైతులకు చేసిన రుణమాఫీ ఇప్పటివరకు రైతుల అకౌంట్లో జమ కాలేదు వెంటనే రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ ప్రాంత రైతులకు నేషనల్ టర్మరిక్ బోర్డును ఏర్పాటు చేయడం సంతోషదాయకం రైతులకు ఈ బోర్డు ద్వారా మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ భారతీయ జనతా పార్టీ నాయకులు ఎడ్మాల వినోద్ రెడ్డి బద్రి సత్యం బండ అంజయ్య పిడుగు ప్రతాపరెడ్డి దండిక లింగం జిల్లా సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఒడితల ప్రణవ్ బాబు

**హుజురాబాద్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** స్వర్గీయ మాజీ రాజ్యసభ ఒడితల రాజేశ్వరరావు మనవడు యువ నాయకులు ఒడితల ప్రణవ్ బాబు శుక్రవారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ పార్టీలో కొంతకాలం పనిచేసిన ప్రణవ్ బాబు శుక్రవారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో కలిసి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం హుజురాబాద్ ప్రాంతంలో సంచలనం రేపింది. ఇటీవల మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ ఒడితల రాజేశ్వరరావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, ఎమ్మెల్యేలు సతీష్ బాబు, రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు లతో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఇటీవల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు సైతం హుజురాబాద్ నియోజకవర్గం లో అట్టహాసంగా జరిగడం విశేషం. ఇంతలోనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేయడం పట్ల హుజురాబాద్ ప్రాంతం లో చర్చనీయాంశంగా మారింది. కాగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆయనకే రానుందన్న ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల పలు మార్పులు జరిగే అవకాశం ఉంది.



# కాంగ్రెస్ రనౌట్, బీజేపీ డక్కౌట్

## 100 పడకల ఆసుపత్రి ప్రారంభసభలో మంత్రి హరీష్ రావు

## ఆరోగ్య తెలంగాణ ఏర్పాటే ప్రభుత్వ ధ్యేయం

## నియోజకవర్గానికి సిటి స్కాన్ మంజూరుకు ఆమోదం



**కోరుట్ల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలో తెలంగాణ ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కృషితో మంజూరై పూర్తి అయినా 100పడకల ఆసుపత్రిని ఈరోజు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రారంభ సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి కెసిఆర్ హయాంలోని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణాగా మార్చాలానే ఉద్దేశ్యం తో ప్రతి నియోజకవర్గం లో బస్తీ దవాఖానాలు ప్రారంభించామని తెలిపారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించే ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు కృషి వల్లే ఈరోజు ఈ 100పడకల ఆసుపత్రి ప్రారంభం అయ్యిందని అలాగే యువకుడు స్వతహాగ వైద్యుడు అయిన డా :కల్వకుంట్ల సంజయ్ మా నియోజకవర్గం లో స్కానింగ్ సెంటర్ లేదని దానిని కూడా మంజూరు చేస్తే ప్రజలకు ఇంకా మేలు కలుగుతుందని పట్టు బట్టి స్కానింగ్ సెంటర్ వచ్చేలా నాతో మాట తీసుకొన్నారని ఇలాంటి యువ నేతలే నేటి రాజకీయాలకు, ప్రజలకు మేలు చేస్తారని కావున ఇలాంటి వారిని గెలిపించుకోవాలని అన్నారు. ఇక రాజకీయాల విషయానికి వస్తే నాటి 10యేండ్ల కాంగ్రెస్ ప్రభుత్వం లో సర్కార్ ఆసుపత్రులకు అనగానే నేనురాను బిడ్డో సర్కార్ దవాఖానాను అని అనే వారని కానీ నేటి 10యేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ దవాఖానాలు కళ కళ లాడుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో ఎదురు చూస్తూ ఉండేవారమణి ఏద్దేవా చేశారు. రైతులకు 24గంటలు ఉచిత విద్యుత్, పట్టణాలలో, గ్రామాలలో పగటి పూట కూడా కరెంట్ ఇచ్చిన ఘనత ముఖ్య మంత్రి కెసిఆర్ దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో పెన్షన్లు 200రూపాయలు ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం 2000రూపాయలు ఇచ్చిందని గుర్తు చేశారు. రైతులకు 10,000?రైతు బంధు, 5,00,000 రూపాయలతో రైతు లకు భీమా కల్పించామని అదే విధంగా సర్కార్ దవాఖానాల్లో నాటి ప్రభుత్వం లో 30శాతం ప్రసావాలు జరిగితే నేటి బీఆర్ఎస్ ప్రభుత్వం లో 70శాతం ప్రసావాలు జరుగుతున్నాయని ఇది అంతా అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీ లు చేస్తామని చేయక మోసం చేస్తే ముఖ్య మంత్రి కెసిఆర్ తండాలన్నింటిని గ్రామ పంచాయతీలు మార్చడం వల్ల 3000వేల మంది గిరిజనులు నేడు సర్పంచులుగా ఉన్నారని అలాగే కెసిఆర్ కిట్టు, షాది ముబారక్, కల్యాణ లక్ష్మీ వంటి పథకాలతో ఆడ బిడ్డలను ఆదుకున్న ఘనత కెసిఆర్ కు దక్కుతుందని అన్నారు తర్వాత కాంగ్రెస్ తాము అధికారం లోకి వస్తామని పగటి కలలు కంటున్నారని కలలు కళ్ళలుగానే మిగులుతాయని కాంగ్రెస్ వాళ్ళు రానౌట్ కావడం ఖాయమని అలాగే బీజేపీ కూడా దేశానికి, రాష్ట్రనికి చేసింది ఏమి లేదని రాష్ట్రం లో బీజేపీ డక్కౌట్ అవుతుందని చివరికి కెసిఆర్ హయాంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జడ్పీ చైర్మన్ దావ వసంత, ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీధర్, డా. సుదీక్షణ దేవి మరియు బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అలంపూర్ నుంచి నేడు ఎమ్మార్పీఎస్ విశ్వరూప పాదయాత్ర

## శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టాలి

## మందకృష్ణ మాదిగ డిమాండ్




**సికింద్రాబాద్ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ మరో పాదయాత్రకు శ్రీకారం చుడుతోంది. నేటి నుంచి తెలంగాణ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపడుతున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ప్రకటించారు. శుక్రవారం ఆయన పార్శీగుట్టలోని ఎమ్మార్పీ ఎస్ జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ...శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నుంచి తమ పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ప్రజల్లో చైతన్యం పెంచడానికి, ప్రభుత్వానికి కనువిప్పు కలిగించడానికి ఉమ్మడి రాష్ట్రంలో పాదయాత్ర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది ప్రప్రథమంగా ఎమ్మార్పీఎస్ అని అన్నారు. ఇంత వరకు మూడు సందర్భాల్లో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించామన్నారు. 7 నుంచి ప్రారంభమయ్యే విశ్వరూప మహాపాదయాత్ర వచ్చే నెల 7 వరకు కొనసాగుతుందన్నారు. పాదయాత్ర చివరి రోజున హైదరాబాద్ శివారులో లక్షలాది మంది మద్దతుదారులతో విశ్వరూప మహాసభ ను పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. ఒకవేళ రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ వెలుబడితే, పోలింగ్ కు 15 రోజుల ముందు తాత్కలికంగా పాదయాత్రను నిలిపివేస్తామన్నారు. 2న కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో తాము బేటి అయిన సందర్భంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, నారాయణ స్వామి ల సమక్షంలో ఎస్సీ వర్గీకరణ కు పూర్తి మద్దతు ప్రకటించారన్నారు. ఎస్సీ వర్గీకరణ పై ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు సానుకూలంగా ఉన్నందున వచ్చే శీతకాల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడుతుందని మందకృష్ణ మాదిగ ఆశాభావం వ్యక్తం చేశారు. 1994లో ప్రారంభించిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి సంబందించిన లక్ష్యం రాబోవు కొద్ది రోజుల్లో నెరవేరుతుందన్న నమ్మకాన్ని మందకృష్ణ వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కేవలం చేవెళ్ళ డిక్లరేషన్ కు మాత్రమే పరిమితం కాకుండా ఎస్సీవర్గీకరణ పై పార్లమెంట్ లో తన గళం వినిపించాలని, సీఎం కేసీఆర్ రాష్ట్రం నుంచి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గోవింద్ నరేశ్, ప్రదీప్, గోపాల్, నరేందర్, నరసయ్య, డప్పు మల్లికార్జున్, గణేశ్, ఉపేందర్, కొమ్ము శేఖర్, సుధాకర్, మహేశ్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో బతుకమ్మ చీరల పంపిణీ



**ధర్మపురి అక్టోబర్ 06 (ప్రజామంటలు):** ధర్మపురిలో బతుకమ్మ చీరల పంపిణీని మున్సిపల్ చైర్పర్సన్ సంగి సత్తమ్మ ఆద్వర్యంలో కమీషనర్ సీ ఎచ్ రమేష్, వైస్ చైర్ పర్సన్ ఇందారపు రామ,న్నమేనేజర్ బి గంగాధర్ సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, కౌన్సిల్ సభ్యులు అయ్యోరి వేణుగోపాల్, తరాల కార్తీక్, గుర్రాల సుధాకర్, వోడ్నాల ఉమా లక్ష్మి, కొంపలా పద్మ, బందారి అశోక్, మొహమ్మద్ యూనుస్, ఆనంతుల విజయల,క్షీకోఆప్షన్ సభ్యులు అప్పల వసంత్ ల సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు.

# గృహ నిర్బంధంలో కాంగ్రెస్ నాయకులు

**కోరుట్ల అక్టోబర్ 06 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అందుకే ఆ పార్టీ నాయకులకు ఎమ్మెల్యేలు మంత్రులకు వినాశకాలే విపరీత బుద్ధి అనేది సరిపోతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయకుండానే ఈరోజు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్రావు లు ప్రారంభోత్సవం చేయడం హాస్యాస్పదమని అన్నారు. అసలు నిర్మాణమే పూర్తి కాలేదని కేవలం స్లాబ్ మాత్రమే వేశారని సిబ్బంది నియామకమే లేదని కేవలం శిలాఫలకంపై పేరు మాత్రమే చూసుకోవాలి. లేదంటే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి రానున్న ఎన్నికల్లో తమ పార్టీ తమ ప్రభుత్వం పదవులు కోల్పోతామని ఆ తర్వాత శిలాఫలకలపై తమ పేర్లు కనబడడం అనేదే ఉండదు అనే ఉద్దేశంతో నిర్మాణం పూర్తి చేయకుండానే ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించడానికి వచ్చారని అన్నారు. ఈ సందర్భంగా నిరసన తెలిపిన తమను గృహనిర్బంధం చేయడం రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యేను తు క్కు తు క్కుగా ప్రజలు ఓడిస్తారని జువ్వాడి కృష్ణారావు అన్నారు ప్రజాస్వామ్యంలో పాలకపక్షం తప్పు చేస్తే ప్రజా కంటక పాలన చేస్తే ప్రతిపక్షం ప్రభుత్వం నిలదీయడం అనేది సహజమని కానీ ప్రతిపక్షాల గొంతు నొక్కాలని ఉద్దేశంతో తమను అన్యాయంగా గృహనిర్బదం చేసి పోలీసులను కాపలా పెట్టారని జవాడి కృష్ణారావు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు వసీం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మ్యాకల నర్సయ్య, తుపాకుల బాజన్న, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, ముక్కెర రాజేష్, పుల్లూరి వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రసూల్ బారి మరుపాక సుమన్, సురు కంటి సతీష్, ఓడునాల గణేష్, సురకంటి రాజశేఖర్, గౌరు రేవంత్, తోట్ల మహేష్, గడప మహేందర్, వెల్మ సనోజు, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా సోడ్స్ గేమ్స్ మీట్ 2023-2024 అండర్ -14 ఆటల పోటీలు



**జనగామ అక్టోబర్ 06 (ప్రజామంటలు):** మహాత్మ జ్యోతిబా పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్, ఇన్స్టిట్యూషన్ సొసైటీ అధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సోడ్స్ గేమ్స్ మీట్ 2023-2024 అండర్ -14 ఆటల పోటీలు యం.జె.పి బాలుర పాఠశాల హన్మకొండజిల్లా, కమలాపూర్ బాలుర నిర్వహించారు. ఆటల పోటీలలో జనగామ జిల్లాలో ఉన్న యం.జె.పి బాలురు గురుకుల పాఠశాల (బచ్చన్నపేట్, విద్యార్థులు. అండర్ -14 వాలీబాల్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ క్రీడలో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థి జి. కార్తీక్ ,ఉమ్మడి వరంగల్ జిల్లా కెప్టెన్‌గా ఎంపిక అయ్యారు. ఎం. రోహిత్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీకి ఎంపిక అయ్యారు. పాఠశాల నుండి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం ఎంతో సంతోషమని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. రాజు, ఎటిపి- దేవయ్య, - చంద్రమౌళి,పిఇటి సాంబయ్య పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తంచేసి విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీకి ఎంపికైన విద్యార్థులను యం.జె.పి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి మనోహర్ రెడ్డి డిసిఒ అనిత, ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

# ఆరు గ్యారెంటీ పథకాలను కరపత్రాల ద్వారా ప్రచారం

**తరిగొప్పుల అక్టోబరు 6 (ప్రజామంటలు):** మండలలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం చేసిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి. అనంతరం మండలంలోని బొంతగట్టు నాగరం, బొత్తలపర్రె, జాలుబాయి తండా, బొజ్యా తండా, కొత్త తండా, మాన్ సింగ్ తండా, వెంకట్ తండా, అంకుషాపురం, సోలిపురం గ్రామాలలో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి. తెలంగాణ ఇచ్చిన తల్లీ సోనియమ్మ మన గడ్డపై 'మనకు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటించింది' మహా లక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత వంటి గొప్ప పథకాలను మనకు ఇచ్చింది. ఈసారి ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి అని తల్లీ సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లీ మాటను నమ్ముదాం చేతి గుర్తును గెలిపిద్దాం...!! గడిచిన తొమ్మిదిన్నర యేండ్ల కాలంలో మనకు ఏం వచ్చిందో ఒక్కసారి ఆలోచించుకోండి. మీ ఇంట్లో వున్న పెద్ద పెద్ద చదువులు చదువుకున్న కొడుకుకు నౌకరి వచ్చిందా?? ఇంకా ఎన్నెండ్లు మీ కొడుకులు చదువుకోవాలి?? వాళ్లకు నౌకరి ఇవ్వకుండా మోసం చేసిన కెసిఆర్ కు ఈ సారి ఓటు చేయకండి..!! ఈ రాష్ట్రంలో వున్న 18 లక్షల దళిత కుటుంబాలు జెర ఆలోచించండి,దళిత బంధు పథకం ద్వారా పది లక్షల రూపాయలు ఎంతమదికి వచ్చినాయి?? పది లక్షల పేరుతో మోసం చేసి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు తప్పా మిగిత సామాన్య ప్రజలకు దళిత బంధు సాయం అందిందా ?? ప్రతి లబ్ది దారుడి నుంచి 2 నుంచి 3 లక్షల వరకు టిఆర్ఎస్ ఎమ్మెల్యే లు వసూలు చేసిన మాట వాస్తవం కాదా?? ఇప్పుడు ఎన్నికల్లో మి ఇళ్లలోకి బి ఆర్ ఎస్ నాయకులు ఓటు వేయండి అని అడగటానికి వచ్చి నప్పుడు నిలదీయండి 'దళిత బంధు ఎవరికి ఇచ్చారో వాల్లనే ఓటు అడగండి అని తరిమి కొట్టండి'. తెలంగాణ రాష్ట్రంలో సగం కంటే ఎక్కువ వున్న బిసి సోదరులారా ఆలోచించండి అసలు బీసీ బంధు సాయం బి ఆర్ ఎస్ కార్యకర్తలకు తప్పా మీకు అందిందా?? మరీ మీకు బీసీ బంధు రానప్పుడు మీరు ఎలా కారు గుర్తుకు ఓటు వేస్తారు అలోచించి బి ఆర్ ఎస్ నాయకులు ఓటు వేయమని అడిగితే నిలదీయండి. బీసీ బంధు ఇచ్చిన వాళ్లనే ఓటు అడగండి అని వెళ్లగొట్టండి. గృహలక్ష్మి పథకం ద్వారా కూడా బి ఆర్ ఎస్ కార్యకర్తలకు తప్పా



వేరే వాళ్లకు ఇండ్లు రాని పరిస్థితి, సామాన్య ప్రజలారా మీరు కూడా అలోచించి ఓటు వేయండి అని అడిగి నప్పుడు మి పదకాలు ఎవరికి ఇచ్చారో వాళ్లనే ఓటు అడగండి అని వెళ్లగొట్టండి...!! ఇన్నిసార్లు మోసం చేసిన కేసిఆర్‌ను ఇక మళ్ళీ నమ్మితే మన బ్రతుకులు మనమే పాడు చేసుకున్న వాళ్ళం అయితాం అలోచించి చేతి గుర్తుకు ఓటు వేయండి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com